ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



3 నంద్యాల

జిల్లా వార్తలు

సోమవారం 6 మే 2024

**ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక**

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపర్ పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.


| | |
|---|---|
| కర్నూలు, డోన్, ఆత్మకూరు, కల్లూరు | - 99854 09260 |
| కర్నూలు, కోడుమూరు, నందికొట్కూరు | - 9985411379 |
| ఆదోని, ఆలూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు | - 9985171793 |
| నంద్యాల, పాణ్యం, ఆళ్ళగడ్డ, బనగానపల్లె | - 9985411377 |



రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన అండతో వైసీపీ నాయకులు రెచ్చిపోయారు. సెటిల్మెంట్లు, దందాలతో అందినకాడికి దోచుకున్నారు. అక్రమ సంపాదనకు ఏకంగా మంత్రి లైసెన్సు ఇవ్వడం వల్లే వారికి అడ్డూ అదుపు లేకుండా పోయిందన్న విమర్శలు ఉన్నాయి. ఒక్కో ముఖ్య అనుచరుడికి ఒక్కో అక్రమ వ్యాపారం అప్పగించడంతో బాగా సొమ్ము చేసుకున్నారన్న చర్చ సాగుతోంది. వైసీపీ ప్రభుత్వంలో నెంబర్-2గా చెలామణి అయిన మంత్రి బుగ్గనకు సొంత నియోజకవర్గం డోన్‌లో తిరుగేం ఉంటుంది. ఇదే అదునుగా మంత్రి బంధువులు, ముఖ్య అనుచరులు చెలరేగిపోయారు. ఇష్టారాజ్యంగా అక్రమ వ్యాపారాలు సాగించి జేబులు నింపుకున్నారన్న విమర్శలు ఉన్నాయి.

- అక్రమ సంపాదనకు లైసెన్సు ఇచ్చిన బుగ్గన
- ఒక్కో ముఖ్య అనుచరుడుకి.. ఒక్కో వ్యాపారం
- ఐదేళ్లపాటు డోన్ నియోజకవర్గంలో అన్నీ దందాలే..
- మంత్రి అండతో రెచ్చిపోయిన బంధువులు, అనుచరులు

# దోచుకో... దాచుకో...!






డోన్, మే 5:

### మంత్రి బంధువు కనుసన్నల్లో సెటిల్మెంట్లు

డోన్ నియోజకవర్గంలో మంత్రి బంధువు కనుసన్నల్లో భారీ దందాలు నడిచాయి. డోన్‌లోని మంత్రి కార్యాలయంలో బుగ్గన స్వయంగా తన బంధువును నియమించి అన్ని అధికారాలు కట్టబెట్టాడు. ఏ ప్రభుత్వ కార్యాలయంలో ఏ పని జరగాలన్నా మంత్రి బంధువును ప్రసన్నం చేసుకోవల్సిందే. లేదంటే ఏ ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ పని జరగని పరిస్థితి. ఇదే అవకాశంగా చేసుకుని మంత్రి బంధువు ప్రతి పనికి ఓ రేటు కట్టి అమ్మ్యామ్యాలు పెద్ద ఎత్తున దండుకున్నట్లు విమర్శలున్నాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారాల్లో సెటిల్మెంట్లతో పెద్ద ఎత్తున డబ్బు గుంజినట్లు ఆరోపణలున్నాయి. ఏ కాంట్రాక్టు పని కావాలన్నా మంత్రి బంధువులు పర్సంటేజీలు ముట్టజెప్పాల్సి ఉండేది అనే విమర్శలున్నాయి. నియోజకవర్గంలో అంగన్‌వాడీ పోస్టులను అంగడిలో సరుకులా అమ్మేసినట్లు విమర్శలున్నాయి. ఒక్కో పోస్టుకు రూ.5లక్షల నుంచి రూ.10 లక్షల వరకు వసూళ్లు చేసినట్లు ఆరోపణలున్నాయి.

### ఆ మండలాల్లోనూ.. వారిదే హవా..

డోన్ నియోజకవర్గంలోని ప్యాపిలి, బేతంచెర్ల మండలాల్లో మంత్రి బుగ్గన కొందరు వైసీపీ నాయకులకు పెత్తనం కట్టబెట్టారు. ప్యాపిలి మండలంలో ఓ వైసీపీ నేత తిరుగులేని హవా నడిపించాడు. మంత్రికి నమ్మిన బంటుగా ఉన్న సదరు నేత కనుసన్నల్లోనే మండలంలో విచ్చలవిడిగా దందాలు సాగించారు. గ్రావెల్, మట్టి దందాలతో భారీగా సొమ్ము చేసుకున్నట్లు విమర్శలున్నాయి. రియల్ ఎస్టేట్ పంచాయతీల్లో సెటిల్మెంట్లతో అడ్డగోలుగా సంపాదనలో మునిగి తేలినట్లు సమాచారం. ఆ మండలంలో ఏ పనులు జరగాలన్నా.. ఏ కాంట్రాక్టు పని కావాలన్నా.. ఏ అధికారి పని చేయాలన్నా సదరు నేత అనుమతి ఉండాల్సిన పరిస్థితులు కల్పించారు. ఇక మంత్రి బుగ్గన సొంత మండలమైన బేతంచెర్లలో సదరు నేతలకే అన్ని అధికారాలు కల్పించారు. మంత్రికి ముఖ్య అనుచరుడుగా ఉన్న ఓ నేత బినామీ కాంట్రాక్టరు అవతారమెత్తాడు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే పంచాయితీలతో సదరు వైసీపీ నేత తలదూర్చి.. సెటిల్మెంట్లతో భారీగా దందాలు సాగించినట్లు ఆరోపణలు ఉన్నాయి. మున్సిపాలిటీతోపాటు మండలంలో జరిగే కాంట్రాక్టు పనులు ఎవరికి వచ్చినా ఆ నేతకు మామూళ్లు ఇవ్వాల్సిందే. కాంట్రాక్టు పనుల్లో పెద్ద ఎత్తున నిధులు స్వాహా చేసినట్లు ఆరోపణలున్నాయి. మంత్రి బంధువైన మరో నేత ఓ సిమెంటు ఫ్యాక్టరీలో ఉద్యోగాలను అమ్మకానికి పెట్టి పెద్ద ఎత్తున సొమ్ము చేసుకున్నట్లు తెలిసింది. మంత్రికి కుడి భుజంగా ఉన్న ఆ మండలంలో పెత్తనం చెలాయిస్తూ ఆయా పనుల్లో సొమ్ము చేసుకున్నట్లు విమర్శలున్నాయి. ఇలా మంత్రి బుగ్గన ఇలాఖాలో కొందరు బంధువులు, ముఖ్య అనుచరులు దందాలతో ఆర్థికంగా ఎదిగారన్న చర్చ జోరుగా రాజకీయ వర్గాల్లో నడుస్తోంది.


### ఇసుకలో అడ్డగోలు దోపిడీ



డోన్ నియోజకవర్గంలో ఇసుక మాఫియా చెలరేగిపోయింది. మంత్రి బుగ్గన బంధువు, వైసీపీలో కీలకంగా ఉన్న ఓ నేతకు ఇసుక అక్రమ వ్యాపారాన్ని అప్పగించినట్లు విమర్శలు ఉన్నాయి. ఇసుక అమ్మకాల్లో మంత్రి బంధువు ఒక ముఠాను ఏర్పాటు చేసుకుని భారీ దందాను నడిపించారు. కర్నూలు జిల్లాలోని ఇసుక రీచుల నుంచి డోన్ మార్కెట్ యార్డులోని స్టాక్ పాయింట్‌కు ఇసుకను డంప్ చేస్తూ వచ్చారు. మంత్రి బంధువు కనుసన్నల్లో మార్కెట్ యార్డులోని డంప్ నుంచి ఇసుక బయటకు పోవాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న లబ్ధిదారులకు ఇసుకను తూతూమంత్రంగా పంపిణీ చేసి చేతులు దులుపుకున్నారు. ఇసుక స్టాక్ పాయింట్ నుంచి ఇసుకను రాత్రి వేళల్లో బ్లాకుల్లో ఇతర రాష్ట్రాలకు తరలించారు. టిప్పర్ ఇసుకను రూ.30వేలకు పైనే బ్లాకుల్లో అమ్మకాలు సాగించి పెద్ద ఎత్తున సొమ్ము చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సదరు నేత వైసీపీలో ప్రజాప్రతినిధి కూడా కావడంతో డోన్ మండలంలో తిరుగులేని హవా నడిపించాడు. పెద్ద ఎత్తున ప్రైవేటు పంచాయితీలు చేస్తూ సెటిల్మెంట్లతో భారీగా ఆర్జించినట్లు ఆరోపణలున్నాయి.

### మంత్రి అనుచరుడే మట్కా డాన్...!

మంత్రి బుగ్గనకు ముఖ్య అనుచరుడుగా ఉన్న మరో వైసీపీ నేతకు మట్కా వ్యాపారాన్ని అప్పగించాడు. మంత్రి అండదండలు పుష్కలంగా ఉండటంతో.. సదరు నేత మట్కా డాన్‌గా ఎదిగిపోయినట్లు విమర్శలు ఉన్నాయి. ఐదేళ్లపాటు డోన్‌లో మట్కా వ్యాపారం ఆ నేతకు కాసుల వర్షం కురిపించింది. మంత్రి అనుచరుడు కావడంతో సదరు నేత మట్కా వ్యాపారానికి అడ్డే లేకుండా పోయింది. మట్కా జూదంతో ప్రతి రోజూ రూ.లక్షల్లో టర్నోవర్ నడిచింది. ఆ నేత మట్కా బీట్ అంతా సేకరించి ప్రతి నెలా రూ.కోట్లలో టర్నోవర్ నడిపే స్థాయికి ఎదిగాడు. డోన్‌లో బహిరంగంగా మట్కా జరుగుతున్నా పోలీసులు అటువైపు కన్నెత్తి చూసే పరిస్థితి కూడా లేకుండా పోయింది. మంత్రి అనుచరుడు కావడంతో సదరు పోలీసులు నెల మామూళ్లు తీసుకొని పరోక్షంగా సహకారాలు అందించారన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో డోన్‌లో మట్కా జూదం పెద్ద ఎత్తున నడిచినా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. మట్కా జూదంలో కూరుకుపోయి వందల మంది ఆర్థికంగా చితికిపోయారు.



### అనుచరుడి అక్రమ మద్యం వ్యాపారం..?

డోన్ పట్టణంలో మంత్రి బుగ్గనకు ముఖ్య అనుచరుడిగా ఉన్న మరో నేత అక్రమ మద్యం వ్యాపారం చేస్తున్నాడు. ఆయనకు మంత్రి అండదండలున్నట్లు వినికిడి. సదరు వైసీపీ నేత ఆధ్వర్యంలోనే పట్టణంలో పెద్ద ఎత్తున అక్రమ మద్యం వ్యాపారం నడుస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి. కర్ణాటక నుంచి పెద్దఎత్తున మద్యం డోన్‌కు తీసుకువచ్చి అమ్మకాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ మద్యం దుకాణాలన్నీ సదరు నేత కనుసన్నల్లోనే నడుస్తున్నట్లు సమాచారం. మద్యం దుకాణాలకు వచ్చే బ్రాండెడ్ కంపెనీల మందును రాత్రికి రాత్రే బయటకు తరలించి బ్లాకుల్లో విక్రయిస్తూ భారీగా సొమ్ము చేసుకున్నట్లు ఆరోపణలున్నాయి. పట్టణంతోపాటు పల్లెల్లోనూ బెల్టు షాపులకు పెద్ద ఎత్తున అక్రమ మద్యాన్ని అధిక ధరలకు సరఫరా చేస్తూ జేబులు నింపుకుంటున్నారు. రేషన్ బియ్యం దందాలోనూ సదరు వైసీపీ నేతకు వాటా ఉన్నట్టు తెలుస్తోంది. మున్సిపాలిటీల్లో జరిగే కాంట్రాక్టు పనులు ఆ నేతకే అప్పగించినట్లు సమాచారం.

## ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు: కలెక్టర్

నంద్యాల క్రైం, మే 5 : సార్వత్రిక ఎన్నికలను పటిష్టంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్, ఎన్నికల అధికారి డా.కె. శ్రీనివాసులు తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఆదివారం కలెక్టర్ శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్‌కుమార్‌రెడ్డి, ఎస్పీ కె. రఘువీర్‌రెడ్డి, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. ప్రవీణ్‌కుమార్‌లతో కలిసి నంద్యాల సమీపంలోని ఆర్జీఎం ఇంజనీరింగ్ కాలేజీ, శాంతిరామ్ మెడికల్ కాలేజీ, శాంతిరాం ఫార్మసీ కాలేజీలలో కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లు, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని ఆరు సెగ్మెంట్ల వారీగా స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లపై చర్చించారు. స్ట్రాంగ్ రూమ్‌లకు కిటికీలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను తీసుకొచ్చే వాహనాలకు అవసరమైన పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేయాలన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రాలకు వచ్చే ప్రజాప్రతినిధుల వాహనాలకు కూడా పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో టేబుళ్ల ఏర్పాటు, రాజకీయ పార్టీల ఏజెంట్లు కూర్చునేందుకు చుట్టూ బారికేడింగ్, అభ్యర్థులు, ఏజెంట్లు వచ్చి వెళ్లేందుకు ప్రత్యేక దారి ఏర్పాటు చేయాలని ఆర్‌అండ్‌బీ అధికారులకు సూచించారు. అనంతరం ఎస్పీ రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ స్ట్రాంగ్‌రూమ్‌ల దగ్గర సీసీ కెమెరాలు, పోలీస్ బందోబస్తుతో నిరంతర నిఘా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల డీఎస్పీ ఎన్. రవీంద్రనాథ్‌రెడ్డి, పాణ్యం సీఐ నల్లప్ప, ఆర్‌అండ్‌బీ అధికారులు పాల్గొన్నారు.



స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు, ఎస్పీ కె.రఘువీర్‌రెడ్డి తదితరులు

## నేటి నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

- ఎన్నికల విధుల్లో ఉంటూ దరఖాస్తు చేసుకున్న వారికి అవకాశం

నంద్యాల (కల్చరల్), మే 05: సార్వత్రిక ఎన్నికలలో మొదటి ప్రక్రియ పోస్టల్ బ్యాలెట్ నేటి నుంచి ప్రారంభం కానుంది. ఇందుకోసం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను పూర్తిచేశారు. ఈనెల 13వ తేదీన ఎన్నికల విధులు నిర్వహించనున్న అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేశారు. 8 వతేదీ వరకు అన్ని నియోజకవర్గాల్లో ఏర్పాటు చేస్తున్న ఫెసిలిటేషన్ సెంటర్లలో ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోనున్నారు. అన్ని రకాల ఎన్నికల్లో విధుల్లో ఉన్న పోలింగ్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కోసం జిల్లాలో 17,939 మంది పోస్టల్ బ్యాలెట్‌ల ఓటర్లు ఉన్నారన్నారు. ఇందులో ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 3372, బనగాపల్లెలో 2858, డోన్‌లో 1970, నందికొట్కూర్‌లో 2224, నంద్యాలలో 4800, శ్రీశైలంలో 2715 మంది ఎన్నికల విధులు, అత్యవసర సేవలకు సంబంధించిన శాఖలు ఉద్యోగులు ఉన్నారన్నారు.

**పోస్టల్ బ్యాలెట్ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫెసిలిటేషన్ సెంటర్లు:**

- ఆళ్లగడ్డ అసెంబ్లీ నియోజకవర్గంలో వైపీఎం హైస్కూల్, జూనియర్ కాలేజీ
- నంద్యాల పట్టణంలోని గిరినాథ్ సెంటర్ దగ్గరలో గల బాలికల గవర్నమెంట్ జూనియర్ కాలేజీ.
- బనగానపల్లె అసెంబ్లీ నియోజకవర్గంలో గవర్నమెంట్ జూనియర్ కాలేజీ.
- నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గంలో జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హైస్కూల్.
- డోన్ అసెంబ్లీ నియోజకవర్గంలో గవర్నమెంట్ బాయ్స్ హైస్కూల్.
- శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గంలో గవర్నమెంట్ బాయ్స్ హైస్కూల్



## భూములు లాగేసుకుంటారు జాగ్రత్త

- జగన్ తెచ్చిన కొత్త చట్టం ప్రమాదకరం
- మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి



ఎర్రగుడిలో జరిగిన ప్రజాగళం బహిరంగ సమావేశంలో మాట్లాడుతున్న బీసీ జనార్దన్‌రెడ్డి


బనగానపల్లె, మే 5: 'వైసీపీ నాయకులు భూములు లాగేసుకునేందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను తీసుకొచ్చారు.' అని మాజీ ఎమ్మెల్యే, బనగానపల్లె టీడీపీ అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డి రైతులను అప్రమత్తం చేశారు. మన భూములను కాజేసేందుకు కుట్రలు చేస్తున్న వైసీపీకి ఓట్లు వేయవద్దని ఆయన పిలుపునిచ్చారు. బనగానపల్లె మండలంలోని ఎర్రగుడి, హుసేనాపురం, యనకండ్ల గ్రామాల్లో శనివారం బీసీ 'ప్రజాగళం' నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ మాట్లాడుతూ ల్యాండ్ టైటిల్ చట్టంతో మన భూములను జగన్ తాకట్టు పెడతారని విమర్శించారు. హుసేనాపురం సభలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తానని మాట ఇచ్చిన జగన్ 9సార్లు విద్యుత్‌చార్జీలు పెంచాడని విమర్శించారు. సొంత నిధులతో వాటర్ ప్లాంట్ నిర్మిస్తే వైసీపీ నాయకులు దాన్ని కూడా నిరుపయోగం చేశారన్నారు. తాను గెలిచిన తర్వాత వాటర్‌ప్లాంట్‌ను ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. పశువుల హాస్పిటల్, పొలాలకు గ్రావెల్ రోడ్డు వేయిస్తామన్నారు. అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత వైసీపీ నాయకులకు లేదన్నారు. ఎర్రగుడి గ్రామంలో టీడీపీ హయాంలో రూ.1.05 కోట్లతో సీసీ రోడ్లు వేయిస్తే.. వైసీపీ కేవలం రూ.10 లక్షలతో నాసిరకం రోడ్లను వేసిందన్నారు. సర్పంచ్‌లను అనేక ఇబ్బందులు జగన్ ప్రభుత్వం పెట్టిందన్నారు. ప్రజలకు పథకాలు కావాలంటే వైసీపీ నాయకుల ఇంటికి వెళ్లి బతిమలాడుకునే పరిస్థితి ఉందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి నెల పింఛన్ రూ.7వేలు అందిస్తుందన్నారు. రెండో నెల నుంచి రూ.4వేలు ఇళ్ల వద్దనే అందచేస్తామన్నారు. సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వరలక్ష్మి, నాయకులు దొనపాటి భాస్కరరెడ్డి, జహంగీర్, బొబ్బల గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా 'నీట్'

కర్నూలు(ఎడ్యుకేషన్), మే 5: నీట్ యూజీ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. మండే ఎండవేడిమికి తోడు పరీక్ష టెన్షన్‌తో విద్యార్థులు ఉక్కిరిబిక్కిరయ్యారు. కర్నూలు జిల్లాలో నీట్ యుజీ పరీక్షకు 4,944 మంది నమోదు చేసుకోగా.. 4838 మంది హాజరయ్యారు. 106 మంది గైర్హాజరయ్యారు. కర్నూలులో 98 శాతం హాజరు నమోదైంది. గామీణ ప్రాంతాల నుంచి కర్నూలుకు వచ్చే విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొంత మంది విద్యార్థులు ప్రైవేటు వాహనాలు అద్దెకు తీసుకుని కర్నూలు చేరుకున్నారు. ఉదయం 11 గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకోవడంతో ఆయా ప్రాంతాలు రద్దీగా కనిపించాయి. ఉదయం 11.30 గంటల నుంచి అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోనికి అనుమతించారు. మధ్యాహ్నం 1.30 గంటల తర్వాత విద్యార్థులను లోపలికి అనుమతించలేదు. ఒక నిమిషం ఆలస్యం నిబంధనతో విద్యార్థులు ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. విద్యార్థులను మెయిన్ గేటు వద్ద చెక్ చేసి అనుమతించారు. చేతిగడియారాలు, బంగారు నగలు సెక్యూరిటీ సిబ్బంది గేటు బయటనే తొలగించి కేంద్రంలోనికి అనుమతించారు. కర్నూలు నగరంలో 7 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. సిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణ పర్యవేక్షణలో నిర్వహించారు.

## నేడు టీడీపీ అధినేత చంద్రబాబు రాక

### చెన్నమ్మ సర్కిల్లో ఉదయం 11 గంటలకు బహిరంగ సభ



కల్లూరు, మే 5: టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు కర్నూలుకు (పాణ్యం నియోజకవర్గం) రానున్నారు. అనంతపురం జిల్లా పర్యటన ముగించుకుని సోమవారం ఉదయం 10.45 గంటలకు బళ్ళారి చౌరస్తా పీపీఎస్‌పీ బెటాలియన్-2 చేరుకుంటారు. అక్కడి నుండి 10.50కి రోడ్డు మార్గం గుండా నగరంలోని చెన్నసర్కిల్‌కు 10.55 గంటలకు చేరుకుంటారు. 11.00 నుండి 12.30 వరకు చెన్నమ్మసర్కిల్లో జరిగే ప్రజాగళం సభలో మాట్లాడతారు. మధ్యాహ్నం 12.40 గంటలకు సభ ముగించుకుని 1.10కు ఓర్వకల్లు ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుని ప్రత్యేక విమానంలో విశాఖపట్టణం చేరుకుంటారు.

**బహిరంగసభను విజయవంతం చేయండి: గౌరు దంపతుల పిలుపు**

టీడీపీ అధినేత, మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు చెన్నమ్మ సర్కిల్లో చేపట్టనున్న ప్రజాగళం బహిరంగసభను విజయవంతం చేయాలని పాణ్యం టీడీపీ అభ్యర్థి గౌరు చరిత, నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జ్ గౌరు వెంకటరెడ్డి కార్యకర్తలుకు పిలుపునిచ్చారు. పాణ్యం నియోజక వర్గంలోని గడివేముల, ఓర్వకల్లు, పాణ్యం, కల్లూరు అర్బన్, రూరల్ మండలాల ప్రజలు సభకు రావాలని అన్నారు.

## హోం ఓటింగ్ షురూ

పగిడ్యాల, మే 5: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా తొలిసారి అమలు చేస్తున్న హోం హోటింగ్ పకడ్బందీ బందోబస్తు నడుమ ఆదివారం నుంచి ప్రారంభమైంది. 80 ఏళ్ల దాటిన వృద్ధులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు మెదటిసారిగా కేంద్ర ఎన్నికల సంఘం హోం టూ ఓటు విధానాన్ని ప్రవేశపెట్టింది. దీంతో 80 ఏళ్ల దాటిన వృద్ధులు, దివ్యాంగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఎన్నికల అధికారులు హోం ఓటింగ్‌ను నిర్వహించారు. పగిడ్యాల మండలంలోని నెహ్రూనగర్ గ్రామానికి ఆదివారం ఉదయం ఎన్నికల అధికారులు చేరుకున్నారు. గ్రామానికి చెందిన నాగన్న అనే వృద్ధుడు మంచానికే పరిమితం కావడంతో బీఎల్వోలు హోం ఓటు వేసేందుకు దరఖాస్తు స్వీకరించారు. దీంతో ఎన్నికల పోలింగ్ అధికారి మధుసూదన్ రావు, తమ సిబ్బందితో నాగన్న ఇంటికి చేరుకొని ఓటు వేసేందుకు అవసరమైన వివరాలను పూర్తి చేశారు. అనంతరం పార్టీలకు చెందిన ఏజెంట్లకు వివరాలు తెలియజేసి బ్యాలెట్ పేపర్లను బ్యాక్స్‌లో వేయించారు. మండల వ్యాప్తంగా 15 మంది హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్నారు.

**చాగలమర్రి:** చాగలమర్రి మండలంలో వయో వృద్ధులు, దివ్యాంగులు హోం ఓటింగ్‌ను సద్వినియోగం చేసుకున్నారు. మండల వ్యాప్తంగా 41 మంది దివ్యాంగులు, వృద్ధులు హోం ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్నారని సెక్టోరియల్ అధికారి న్యామతుల్ల తెలిపారు. చాగలమర్రిలో 10, చింతల చెరువు 4, చిన్నవంగలి 2, పెద్దవంగలి 2, నగల్లపాడు తదితర గ్రామాల్లో దివ్యాంగులు, వృద్ధులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో సుబ్బరాయుడు, మైక్రో అబ్జర్వర్, పోలింగ్ ఏజెంట్లు, పోలీసులు ఉన్నారు.



చాగలమర్రిలో ఇంటి వద్దనే ఓటు వేయిస్తున్న ఎన్నికల అధికారులు

## ఎన్నికల సిత్రాలు

### శంఖం పూరించిన రాజన్న



శ్రీశైలం టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి ఎన్నికల శంఖం పూరించారు. ప్రచారంలో భాగంగా ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని గాంధీ పార్కు వద్ద అభిమానులు అందించిన శంఖం ఊది జనాలను ఆకట్టుకున్నారు. అదేవిధంగా వాహనంపైన ఉన్న ఆయన ఓ చిన్నారిని ఎత్తుకొని ఓటర్లను ఆకర్షించారు.

\- ఆత్మకూరు



### అమ్మలాంటి.. బంగారమ్మ



ఎన్నికల వేళ చిత్ర విచిత్రాలు చోటుచేసుకుంటున్నాయి. పోలింగ్ సమయం దగర్గర పడుతుండడంతో అభ్యర్థులు, వారి తరపు బంధువులు వినూత్నంగా ప్రచారం సాగిస్తూ ముందుకు సాగుతున్నారు.ఇందులోభాగంగానే మంత్రాలయం టీడీపీ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి మరదలు బంగారమ్మ కోసిగిలో బాలుడికి స్నానం చేయిస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది.

\- కోసిగి

### కొడితే కొట్టాలి.. గెలుపు పట్టాలి





కర్నూలు టీడీపీ అభ్యర్థి టీజీ భరత్ రోజుకో వినూత్న రీతిలో ప్రచారం సాగిస్తున్నారు. ఆదివారం బీ క్యాంపులోని క్రీడా మైదానంలో కలియదిరిగారు. అక్కడ ఉన్న క్రీడాకారులను పలకరించి టీడీపీని గెలిపించాలని కోరారు. అనంతరం క్రికెట్, వాలీబాల్ ఆడి అక్కడ ఉన్న యువకులను ఆకట్టుకున్నారు.

\- కర్నూలు అర్బన్



# పెత్తనమంతా రెడ్లదే

● ఎక్కువ సార్లు గెలిచింది కాంగ్రెస్ అభ్యర్థులే ● మూడు సార్లు జెండా ఎగరేసిన టీడీపీ

**నంద్యాల, మే 6 (ఆంధ్రజ్యోతి)/నందికొట్కూరు: జిల్లాలోని ఏకైక ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం నందికొట్కూరు. ఇక్కడ ఎస్సీ సామాజిక వర్గీయులు ఎక్కువ. అయితే పెత్తనం మాత్రం రెడ్లదే! రిజర్వుడు నియోజకవర్గంగా మారే వరకు నందికొట్కూరులో రెడ్లే ఎక్కువ సార్లు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. ఇక ఎస్సీ నియోజకవర్గంగా మారిన తర్వాత కూడా ఇక్కడ రాజకీయాలను రెడ్లే శాసిస్తున్నారు.**

● నందికొట్కూరు ఎన్నికల చరిత్ర..

స్వాతంత్ర్యం అనంతరం 1952లో నందికొట్కూరు నియోజకవర్గంగా ఏర్పడింది. ఇప్పటి వరకు ఈ నియోజకవర్గానికి 16 సార్లు ఎన్నికలు జరిగాయి. 2009లో ఎస్సీ రిజర్వుడు స్థానంగా మారే వరకు జరిగిన ఎన్నికల్లో ఎస్.కె.లింగం మినహా, దాదాపు 12 సార్లు ఎన్నికైన ఎమ్మెల్యేలంతా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారే కావడం గమనార్హం! 1952లో జరిగిన మొట్టమొదటి ఎన్నికల్లో కమ్యూనిస్టు యోధుడు చంద్ర పుల్లారెడ్డి సీపీఐ నుంచి గెలుపొందారు. ఇందులో అత్యధికంగా కాంగ్రెస్, కాంగ్రెస్(ఐ)తో కలిపి ఎనిమిది సార్లు, టీడీపీ మూడు సార్లు, సీపీఐ ఒకసారి, వైసీపీ అభ్యర్థులు రెండు సార్లు గెలుపొందారు. ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు గెలిచారు. 1972లో మద్దూరు సుబ్బారెడ్డి ఏకగ్రీవంగా గెలుపొందడం విశేషం. అత్యధికంగా బైరెడ్డి శేషశయనా రెడ్డి మూడు సార్లు గెలుపొంది కాంగ్రెస్ హయాంలో రాష్ట్ర మంత్రిగా కూడా పని చేశారు. ఆయన కుమారుడు 1994, 1999లో బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి రెండు సార్లు గెలిచారు. నందికొట్కూరు ఎస్సీ నియోజకవర్గంగా మారే చివరి ఎన్నికలు 2004లో గౌరు చరిత నందికొట్కూరు నుంచి మొదటి మహిళా ఎమ్మెల్యేగా గెలుపొందారు.




నందికొట్కూరు (ఎస్‌సీ) నియోజకవర్గంలోని కొత్తపల్లి, పాములపాడు, జూపాడుబంగ్లా, నందికొట్కూరు పగిడ్యాల మిడ్తూరు ఆరు మండలాల్లో 63,966 ఇళ్లు ఉండగా అందులో 2,69,053 జనాభా ఉంది. ఇందులో పురుషులు 1,35,192,

### ● నియోజకవర్గం ఓటర్లు 216559..

స్త్రీలు 1,25,766 మంది ఉన్నారు. ఎస్సీ జనాభా 67,054 కాగా ఎస్టీలు 3476 మంది ఉన్నారు. నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 216559 ఉండగా, పురుషులు 106215 మంది, మహిళలు 110417 మంది, థర్డ్ జండర్లు 17 మంది ఉన్నారు.

### ● నియోజకవర్గ భౌగోళిక సరిహద్దు..

నందికొట్కూరు నియోజకవర్గానికి మూడు నియోజకవర్గాలు, తెలంగాణ రాష్ట్రం సరిహద్దులుగా ఉన్నాయి. నియోజకవర్గానికి తూర్పు శ్రీశైలం నియోజకవర్గం, పడమర కోడుమూరు, దక్షిణాన పాణ్యం, ఉత్తరాణ కృష్ణానది, తెలంగాణ రాష్ట్రం సరిహద్దులుగా ఉన్నాయి. శ్రీశైలం జలాశయం వల్ల ముంపునకు గురైన గ్రామాలు ఎక్కువగా నందికొట్కూరు నియోజకవర్గంలోనే ఉండటం గమనార్హం. ఇక ప్రముఖ క్షేత్రం సంగమేశ్వరం, రాష్ట్రంలోని ఏకైక సరస్వతి దేవీ (కొలనుభారతి) పుణ్యక్షేత్రం నందికొట్కూరులోనే ఉండటం విశేషం.

### వ్యవసాయ ఆధారిత నియోజకవర్గం

నందికొట్కూరు నియోజకవర్గం వ్యవసాయమే ఆధారంగా ఉంది. కృష్ణా నది నియోజవర్గ సరిహద్దులో ప్రవహిస్తోంది. సుంకేసుల నుంచి కర్నూలు టు కడప కాలువ ద్వారా నందికొట్కూరు, పగిడ్యాల, జూపాడుబంగ్లా, పాములపాడు మండలాలకు సాగు నీరు అందుతోంది. కొత్తపల్లి, నందికొట్కూరు, పాములపాడు మండలాల్లో ఎత్తిపోతల పథకాల ద్వారా సాగునీరు అందుతోంది. కేవలం ఒక్క మిడ్తూరు మండలానికి మాత్రమే ఎలాంటి సాగునీటి పథకాలు లేవు.

### ● ఎమ్మెల్యేల పేర్లతో కాలనీలు:

నందికొట్కూరు పట్టణంలో ఎమ్మెల్యేల పేర్లతో పలు కాలనీలు ఏర్పడ్డాయి. ఎస్.కె. లింగం నుంచి కాలనీలకు పేర్లు పెట్టడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగానే లింగం కాలనీ, బైరెడ్డి శేషశయనారెడ్డి నగర్, బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి నగర్ ఇలా పలు కాలనీలు ఎమ్మెల్యేలు చేసిన కృషికి గుర్తుగా వారి పేర్లతో ఏర్పడ్డాయి.

### ● పునర్విభజన:

2009లో పునర్విభజనలో భాగంగా నందికొట్కూరు నియోజకవర్గాన్ని ఎస్సీ రిజర్వుడుగా మార్చారు. అంతకు ముందు ఐదు మండలాలు ఉన్న ఈ నియోజకవర్గం ఆరుకు పెరిగింది. ఓర్వకల్లు మండలం పాణ్యం నియోజకవర్గంలో కలవగా, నందికొట్కూరులో పాములపాడు, కొత్తపల్లి మండలాలు కొత్తగా కలిశాయి. ప్రస్తుతం నందికొట్కూరు, పగిడ్యాల, మిడ్తూరు, పాములపాడు, జూపాడుబంగ్లా, కొత్తపల్లి మండలాలు నియోజకవర్గంలో భాగంగా ఉన్నాయి. రిజర్వుడుగా మారిన తర్వాత నుంచి కాంగ్రెస్ అభ్యర్థి ఒకసారి గెలవగా, వైసీపీ అభ్యర్థులు రెండు సార్లు గెలిచారు. అయితే వీరంతా స్థానిక రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారి అండదండలతోనే ఎమ్మెల్యేలుగా గెలవటం గమనార్హం.

**1952-2019 వరకు నందికొట్కూరు నియోజకవర్గంలో పోటీ చేసిన అభ్యర్థులు, విజేతల వివరాలు ఇవీ...**

| | గెలిచిన అభ్యర్థి | పార్టీ | సమీప ప్రత్యర్థి | పార్టీ | మొత్తం ఓట్లు | ఆధిక్యం |
|---|---|---|---|---|---|---|
| 1952 | సి.పుల్లారెడ్డి | సీపీఐ | సుబ్బారెడ్డి | కాంగ్రెస్ | 70,983 | 11,907 |
| 1955 | ఎన్.కె.లింగం | కాంగ్రెస్ | పుల్లారెడ్డి | సీపీఐ | 2,17,030 | 7,563 |
| | అయ్యపురెడ్డి | కాంగ్రెస్ | పుల్లారెడ్డి | సీపీఐ | --- | 11306 |
| 1962 | పుల్యాలవెంకటకృష్ణారెడ్డి | స్వతంత్ర | సీ.ఆర్.రెడ్డి | కాంగ్రెస్ | 65,525 | 3,857 |
| 1967 | చల్లా రాంభూపాల్‌రెడ్డి | కాంగ్రెస్ | వెంగళరెడ్డి | స్వతంత్ర | 84,387 | 2,927 |
| 1972 | మద్దూరు సుబ్బారెడ్డి | కాంగ్రెస్ | ఏకగ్రీవం | --- | 1,08,866 | ---- |
| 1978 | బైరెడ్డి శేషశయనారెడ్డి | కాంగ్రెస్(ఐ) | ఎం.సుబ్బారెడ్డి | స్వతంత్ర | 99,386 | 10,772 |
| 1983 | బైరెడ్డి శేషశయనారెడ్డి | స్వతంత్ర | ఐ.తిమ్మారెడ్డి | టీడీపీ | 1,11,437 | 4,484 |
| 1985 | ఐ.తిమ్మారెడ్డి | టీడీపీ | బి.శేషశయనారెడ్డి | కాంగ్రెస్ | 1,23,771 | 2,072 |
| 1989 | బైరెడ్డి శేషశయనారెడ్డి | కాంగ్రెస్ | తిమ్మారెడ్డి | టీడీపీ | 1,42,463 | 4,128 |
| 1994 | బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి | టీడీపీ | గిడ్డారెడ్డి | కాంగ్రెస్ | 1,40,070 | 28,120 |
| 1999 | బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి | టీడీపీ | జి.వెంకటరెడ్డి | కాంగ్రెస్ | 1,51,675 | 14,283 |
| 2004 | గౌరు చరితారెడ్డి | కాంగ్రెస్ | బి.రాజశేఖర్‌రెడ్డి | టీడీపీ | 1,72,052 | 13,488 |
| 2009 | లబ్బివెంకటస్వామి | కాంగ్రెస్ | సి.బిచ్చన్న | టీడీపీ | 1,83,609 | 5,773 |
| 2014 | యక్కలదేవి ఐజయ్య | వైసీపీ | లబ్బివెంకటస్వామి | టీడీపీ | 1,60,024 | 21,862 |
| 2019 | తోగూరు ఆర్థర్ | వైసీపీ | బండి జయరాజ్ | టీడీపీ | 1,71,721 | 40,259 |

### విద్యావంతుడి మాట

## ఐటీ ప్రదాత చంద్రబాబే



హైదరాబాదులో ఐటీ రంగం ఇంత పెరిగిందంటే ఐటీ ప్రదాత టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడేనని ఐటీ ఉద్యోగి, టీడీపీ నాయకుడు హుసేన్‌బాషా అన్నారు. ఆదివారం రుద్రవరంలో మండల కన్వీనరు ఎల్‌వీ రంగనాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రతి ఐటీ ఉద్యోగి స్వచ్ఛందంగా పాల్గొని టీడీపీని గెలిపించాలని కోరారు. అన్నివిధాలా ఏపీలో అభివృద్ధి జరగాలంటే టీడీపీ అధికారంలోకి రావాలని పిలుపునిచ్చారు.

\- రుద్రవరం

## పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోండి: కలెక్టర్




ఫెసిలిటేషన్ సెంటర్లను తనిఖీ చేస్తున్న కలెక్టర్ డా.జి.సృజన

**కర్నూలు(కలెక్టరేట్), మే 5:** నేటి నుంచి మే 8వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు ఆయా నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన అన్నారు. ఆదివారం 138-పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గం సంబంధించి నగరంలోని బీ క్యాంపులో ఉన్న ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను, 137-కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఎ.క్యాంపులోని ఇందిరాగాంధీ మెమోరియల్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను, 143-కోడుమూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి పాత కంట్రోల్ రూమ్ దగ్గర ప్రభుత్వ టౌన్ మోడల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు ఓటర్ల జాబితాలో పేరు ఉండి, అనివార్య కారణాల వల్ల పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోలేక పోతే, ఏ నియోజకవర్గంలో ఓటు ఉంటే.. ఆ నియోజకవర్గం ఆర్వోకు 6, 7, 8 తేదీల్లో ఫామ్-12 దరఖాస్తు, ఎన్నికల డ్యూటీ ఆర్డర్‌లను సమర్పించి అక్కడే ఉన్న ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటు హక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క ఓటరుకు వారి నియోజకవర్గం ఫెసిలిటేషన్ సెంటర్ వివరాలు తెలుపుతూ ఓటు హక్కు వినియోగించుకోవాల్సిందిగా వారి మొబైల్ ఫోన్‌లకు సందేశం (ఎస్ఎంఎస్) పంపించామని కలెక్టర్ తెలిపారు. ఫెసిలిటేషన్ కేంద్రాలు 6, 7, 8 తేదీల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడుతాయని తెలిపారు. కాగా పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి ఫారం-12లో 15,827 మంది దరఖాస్తు చేసుకోగా ఫారం-12-డి(హోం ఓటింగ్)కు 997, ఫారం-12-డి(అత్యవసర సేవలు)కు 1,257 వచ్చాయి. మొత్తంమీద 18,081 మొత్తం దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు.

# నలిగిపోతున్న నాలుగో సింహం

● పోలీసుల టీఏ, డీఏలకు మంగళం
● సరెండర్ లీవ్‌లకూసంకెళ్లు
● సమస్యలపై నోరెత్తలేని దయనీయం
● వైసీపీ పాలనలో పోలీసుల దుస్థితి ఇది

**నంద్యాల (నూనెపల్లె), మే 5:** దొంగలు పడితే మేము పట్టుకోవాలి. శాంతి భద్రతలకు విఘాతం కలిగితే చక్కదిద్దాలి. ప్రముఖులు పర్యటనకు వస్తే చెమటలు కక్కేలా బందోబస్తు చేయాలి. అధికారుల ఆదేశాలు పాటించే క్రమంలో వారి తిట్లు తినాలి. ఎండైనా.. వానైనా.. చలి అయినా విధులు నిర్వర్తించాల్సిందే. పైకి కనిపించే గాంభీర్యం తమ జీవితాల్లో లేదని లేదని పోలీసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో విధుల్లో, వ్యక్తిగతంగా కష్టాల పాలు అయ్యామని వాపోతున్నారు. డిమాండ్ల సాధనకు, సమస్యల పరిష్కారానికి ఉద్యోగులు పోరాడినట్టు తాము పోరాడలేమని క్రమశిక్షణ పేరుతో చేతులు కట్టేస్తున్నారని చెబుతున్నారు. సమాజం కోసం పని చేసే పోలీసులు వారి సమస్యల పరిష్కారానికి నోరెత్తని స్థితి ఏర్పండింది. 20 ఏళ్ల సర్వీసులో ఏనాడు ఎరగని అరాచకం

### వీక్లీ ఆఫ్ ఏదీ..?

సింగాగద్దె ఎక్కిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పోలీసులపై అమితమైన ప్రేమను ఒలకబోశారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా వీక్లీ ఆఫ్‌లు ఇస్తామంటూ హామీలు గుప్పించింది. అధికారం చేపట్టిన ఆరు నెలల తర్వాత వీక్లీ ఆఫ్‌లు అమలు చేశారు. ఆరు నెలలు గడిచాయో లేదో వీక్లీ ఆఫ్‌లకు మంగళం పాడేశారు. అదేమని అడిగితే సరిపడా సిబ్బంది లేరంటూ వంక పెట్టారు. జాబ్ క్యాలెండర్ అంటూ యువతను నట్టేట ముంచారు. పోలీసు రిక్రూట్‌మెంట్ చేయకుండా వదిలివేశారు. ఒక పక్క వందల సంఖ్యలో సిబ్బంది ఉద్యోగ విరమణ చేస్తుంటే దానికి తగ్గట్టుడా కొత్త ఉద్యోగాలు ఇవ్వకుండా మీనమీషాలు లెక్కించారు. ఉన్న అరకొర సిబ్బందితోనే నెట్టుకొస్తున్నారు.


### సరెండర్ లీవులకు సంకెళ్లు....

పోలీలసు సిబ్బంది అంటే 24 గంటలు డ్యూటీ చేయాల్సిందే. ఏడాది పొడవునా విధులు నిర్వహించాలి. నిరంతరం విధుల్లో ఉండటంతో వీరి కోసం ఏడాదికి ఒక నెల జీతం అదనంగా చెల్లించేవారు. దీనిని విడతల వారీగా చెల్లించేవారు. ఏడాదిలో జనవరి, జూలై, నవంబరు నెలల్లో చెల్లించేవారు. మూడు టర్మ్‌ల సరెండర్ లీవులు చెల్లించాల్సి ఉండగా ఇప్పటి వరకు అది సాధ్యం కాలేదు. ఒక్కొక్కరికి వారి క్యాడర్‌ను బట్టి అంటే కానిస్టేబుల్ నుంచి ఉన్నతాధికారి వరకు ఒక్కొక్కరికి రూ.లక్ష నుంచి, రూ.4.5 లక్షల వరకు ఇవ్వాల్సి ఉంది. దీనిపై యూనియన్ నాయకులు అడుగుతున్నా ప్రభుత్వం మీన మేషాలు లెక్కిస్తోందని పోలీసు సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చూశామని, వైసీపీ ప్రభుత్వ పాలనలో తిట్లు, శాపనార్థాలే ఎదురవుతున్నాయని ఆవేదన చెందుతున్నారు.

### టీఏ డీఏలకు మంగళం....

పోలీసులు విధి నిర్వహణలో భాగంగా ప్రతి ఒక్కరూ గస్తీ తిరగాల్సిందే. వివిధ ప్రాంతాలకు వెళ్లాలి. ఇందుకు సిబ్బంది అందరికీ టీఏ ఇచ్చేవారు. ప్రతి నెలా రూ.1400-చెల్లించేవారు. బందోబస్తుల నిమిత్తం వేరే ప్రాంతానికి వెళితే రోజుకు టీఏగా రూ.500 నుంచి 600 వరకు



ఇచ్చేవారు. గత ప్రభుత్వం హయాంలో ఆలస్యంగా ఇచ్చినా కనీసం మూడు నాలుగు నెలలకోసారి అయినా సొమ్ము మొత్తం చెల్లించేవారు. ఇలా ఒకేసారి పెద్ద మొత్తంలో నగదు వస్తుండంతో సంతోషించేవారు. వైసీపీ పాలనలో టీఏ, డీఏలు మానేశారు. పెద్ద మొత్తంలో బకాయిలు పేరుకుపోయాయి. కానీ గట్టిగా అడగలేని పరిస్థితి.

### బీమా ఏదీ....?

ప్రభుత్వ ఉద్యోగులకు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ లైఫ్ ఇన్సూరెన్స్ ఉంటుంది. ఒక్కో ఉద్యోగి వారి స్థోమతను బట్టి రూ.650 చెల్లిస్తారు. ఈ మొత్తాన్ని ప్రభుత్వం జీతంలో నుంచి కట్ చేస్తుంది. ఇలా కట్ చేసిన సొమ్ము ఉద్యోగుల ఖాతాలో కనిపించాలి. కానీ జీరో చూపిస్తోంది. పైగా కట్ చేసిన సొమ్మును బీమా కంపెనీకీ కట్టడం లేదని, ప్రభుత్వమే వాడేసుకుంటుందని పోలీసు సిబ్బంది ఆరోపిస్తున్నారు. బీమా కంపెనీకీ డబ్బులు కట్టని పరిస్థితిలో ఒకవేళ ఉద్యోగికి ఏదేని అనుకోని ఘటన జరిగితే సదరు కుటుంబాన్ని ఎవరు ఆదుకుంటారని సిబ్బంది ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం నుంచి తనకు రూ.1.5 లక్షల సరెండర్ లీవులు చెల్లించాలని ఓ హెడ్ కానిస్టేబుల్ ఆవేదన చెందుతున్నారు. అలాగే ఉద్యోగ విరమణ ప్రయోజనం అందలేదని మరో విశ్రాంత పోలీసు ఉద్యోగి తెలిపారు.

# నచ్చితే మళ్లీ.. మళ్లీ!

● వరుస ఎన్నికల్లో ఒకే వ్యక్తికి పట్టం కట్టబెట్టిన ఓటర్లు
● బీవీ సుబ్బారెడ్డి నాలుగు సార్లు, కే సుబ్బారెడ్డి మూడు సార్లు ఎన్నిక
● ఆ తర్వాత ఫ్యాక్షన్ నాయకులదే హవా







**నంద్యాల, మే 5 (ఆంధ్రజ్యోతి)/బనగానపల్లె:** బనగానపల్లె మొదట్లో కోయిలకుంట్ల నియోజకవర్గంలో భాగంగా ఉండేది. పునర్విభజనలో భాగంగా బనగానపల్లె నియోజకవర్గంగా ఏర్పడింది. 1952 నుంచి ఇప్పటి వరకు 15 సార్లు సాధారణ ఎన్నికలు, ఒకసారి ఉప ఎన్నిక (1975లో) జరిగాయి. ఇక్కడ మొదటి రెండు పర్యాయాలు సోషలిస్టు, స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. టీడీపీ ఆవిర్భావం వరకు కాంగ్రెస్ ఎక్కువ సార్లు గెలుపొందింది. ఆ తర్వాత టీడీపీ వరుసగా విజయాలు సాధించింది.

### గెలుపు ఓటములను తేల్చేది వీరే..

బనగానపల్లె నియోజకవర్గంలో మొత్తం 241179 ఓట్లు ఉండగా బనగానపల్లె మండలం దాదాపు 82,323 ఓట్లు, అవుకు మండలంలో 42908 ఓట్లు, కొలిమిగుండ్ల మండలంలో 42395 ఓట్లు, కోవెలకుంట్ల మండలంలో 38,366 ఓట్లు, సంజామల మండలంలో 31811 ఓట్లు ఉన్నారు. దాదాపు 30 శాతానికి పైగా ఓటర్లతో బనగానపల్లె మండలం ఆయా పార్టీల అభ్యర్థుల గెలుపోటములను శాసిస్తోంది. ఇక ఆ తర్వాత అవుకు మండల ఓటర్లు అభ్యర్థుల గెలుపును ప్రభావితం చేస్తోంది.

### ● హాట్రిక్ వీరులు..

బనగానపల్లె నియోజకవర్గంగా ఏర్పడక ముందు కోయిలకుంట్ల నియోజకవర్గంగా ఉండేది. 2009 వరకు 13 సార్లు కోయిలకుంట్ల నియోజకవర్గ పరిధిలోనే ఎన్నికలు జరిగాయి. 1952లో జరిగిన మొదటి ఎన్నికల్లో ఎన్‌వీ రెడ్డి సోషలిస్టు పార్టీ తరఫున గెలుపొందారు. 1955 రెండో ఎన్నికల్లో బీవీ సుబ్బారెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందారు. ఇక ఆ తర్వాత బీవీ సుబ్బారెడ్డి 1962 నుంచి 1972 వరక మూడు పర్యాయాలు కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొంది నాలుగు సార్లు వరుసగా విజయం సాధించిన నేతగా నిలిచారు. ఆ తర్వాత దశాబ్దం పాటు ఆయా నేతలు గెలుస్తూ వచ్చారు. టీడీపీ ఆవిర్భావం తర్వాత 1985 నుంచి 1994 వరకు కే సుబ్బారెడ్డి మూడు సార్లు వరుసగా విజయం సాధించి హాట్రిక్ కొట్టారు. అప్పటి వరకు మంచితనం ఉన్న నాయకులను ఎన్నుకుంటూ వచ్చిన కోయిలకుంట్ల ఓటర్లు ఆ తర్వాత ఫ్యాక్షన్ నాయకులకు పట్టం కడుతూ వచ్చారు. 1999 నుంచి కిందటి ఎన్నికల వరకు మధ్యలో 2014లో ఒకసారి బీసీ జనార్దన్‌రెడ్డి మినహా ఫ్యాక్షన్ నేతలుగా ముద్రపడ్డ చల్లా రామకృష్ణారెడ్డి, కాటసాని రామిరెడ్డికే ప్రజలు ఓట్లు వేస్తూ గెలిపిస్తూ వస్తున్నారు.

**కురువల వస్త్రధారణలో...**



టీడీపీ తరపున కర్నూలు ఎంపీ స్థానానికి పోటీ చేస్తున్న బస్తిపాటి నాగరాజు ఎమ్మిగనూరులో జరిగిన కురువల ఆత్మీయ సమ్మేళనంలో ఇలా కురువ సంప్రదాయ వస్త్రధారణలో కనిపించారు.

- ఎమ్మిగనూరు







# హోరాహోరీ పోరు.. గెలిచేదెవరు..?

బిగ్ ఫైట్

## కర్నూలు బరిలో టీజీ భరత్, ఇంతియాజ్

కీలకం

- **ఓటర్ల వివరాలు:**

| | |
|---|---|
| నియోజకవర్గం | : కర్నూలు |
| పోలింగ్ కేంద్రాలు | : 258 |
| మొత్తం ఓటర్లు | : 2,74,465 |
| పురుషులు | : 1,32,769 |
| మహిళా ఓటర్లు | : 1,41,665 |
| థర్డ్ జండర్ ఓటర్లు | : 31 |

- **సామాజిక వర్గాల వారిగా (సుమారుగా)..:**

| | |
|---|---|
| ముస్లిం మైనార్టీలు | : 70 వేలు |
| ఎస్సీలు | : 55 వేలు |
| ఆర్యవైశ్యులు | : 20 వేలు |
| వాల్మీకులు | : 25 వేలు |
| బలిజలు | : 15 వేలు |
| నాయి బ్రహ్మణులు | : 9 వేలు |
| బేస్త | : 8 వేలు |
| చేనేతలు | : 8 వేలు |
| రెడ్లు | : 10 వేలు |
| కమ్మ | : 6 వేలు |
| ఇతరులు | : 48,465 |

**కర్నూలు, మే 5 (ఆంధ్రజ్యోతి):** కందెనవోలు కోట ఈసారి ఎవరిదో అన్న చర్చ సాగుతోంది. ప్రధానంగా టీడీపీ, వైసీపీల మధ్య పోటీ నడుస్తోంది. ఈ హోరాహోరీ పోరులో టీజీ భరత్, ఇంతియాజ్ సై అంటున్నారు. గత ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందిన టీడీపీ అభ్యర్థి టీజీ భరత్ ఎలాగైనా గెలవాలనే లక్ష్యంగా ఐదేళ్లుగా సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల మధ్యలోనే ఉంటున్నారు. వైసీపీ అభ్యర్థి ఏఎం ఇంతియాజ్ ఎన్నికల ముందు ఉద్యోగానికి రాజీనామా చేసి బరిలో దిగారు. ప్రజలకు కొత్త వ్యక్తి.. నాన్ లోకల్ అనే ముద్ర ఉంది. ఆయన సామాజికవర్గానికే చెందిన జిలానీ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు.

కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం 1952లో ఏర్పడింది. కర్నూలు అర్బన్ సహా రూరల్ మండలం, కల్లూరు మండలాలు ఈ నియోజకవర్గం పరిధిలోనే ఉండేవి. 2009 నియోజకవర్గల పునర్విభజన తరువాత కార్పొరేషన్ పరిధిలోని 32 వార్డులతో కర్నూలు నియోజకవర్గంగా ఏర్పడింది. 1952 నుంచి 2019 వరకు 15 పర్యాయాలు ఎన్నికలు జరిగితే.. 9 సార్లు కాంగ్రెస్, టీడీపీ, సీపీఎం, వైసీపీ రెండు పర్యాయాలు చొప్పున విజయం సాధించాయి. టీడీపీ ఆవిర్భావం తరువాత 1983లో జరిగిని ఎన్నికల్లో ఓటర్లు టీడీపీకే పట్టం కట్టారు. ఆ పార్టీ అభ్యర్థి రాంభూపాల్‌రెడ్డి విజయం సాధించి.. ఆ తరువాత కాంగ్రెస్‌లో చేరారు. 1999లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి టీజీ వెంకటేశ్ విజయం సాధించారు. పొత్తులో భాగంగా ఓసారి టీడీపీతో.. మరోసారి కాంగ్రెస్‌తో జతకట్టిన సీపీఎం రెండుసార్లు గెలిచింది. 2009 ఎన్నికల్లో రెండోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించిన టీజీ వెంకటేశ్ ఉమ్మడి రాష్ట్రం ముఖ్యమంత్రులు కె. రోశయ్య, నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి కాబినెట్‌లో మంత్రిగా పని చేశారు. 1952లో తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికైన దామోదరం సంజీవయ్య మద్రాస్ రాష్ట్రంలోనూ, ఆంధ్ర రాష్ట్రంలోనూ మంత్రిగా పని చేశారు. ఉమ్మడి ఏపీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా చరిత్రలోకి ఎక్కారు.

- **అందరి చూపు కర్నూలు వైపే..!:** కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. పోయిన ఎన్నికల్లో టీజీ భరత్ గెలుపు అంచుల దాకా వెళ్లి చివరలో రెండు రౌండ్లలో వెనుకబడి అతి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందారు. ఇక్కడి నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన హఫీజ్‌ఖాన్‌కు మళ్లీ టికెట్ ఇవ్వకుండా ఐఏఎస్ అధికారి ఇంతియాజ్‌ను ఉద్యోగానికి రాజీనామా చేయించి కర్నూలు నుంచి పోటీ చేయించింది. కూటమి పార్టీలు జనసేన, బీజేపీ శ్రేణులు కూడా టీడీపీ గెలుపు కోసం విశేష కృషి చేస్తున్నాయి. అదే క్రమంలో వైసీపీ అభ్యర్థి ఏఎం ఇంతియాజ్ కూడా ప్రచారం జోరు పెంచారు. ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ అభ్యర్థి గాయత్రి హాస్పిటల్స్ అధినేత జిలానీ పోటీలో ఉన్నారు.

### టీజీ భరత్ బలాలు..

- 2019 ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందాడనే సానుభూతి. ఐదేళ్లుగా నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎమ్మెల్యే కాకపోయినా ప్రజలకు నేనున్నారనే భరోసా ఇవ్వడం. వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు ద్వారా ప్రజల మధ్యనే ఉండడం.

- **బలహీనతలు..!:**
- ముస్లిం ఓటర్లు అత్యధికంగా ఉండటం
- బీజేపీ, టీడీపీ కూటమిపై వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలు చేయడం

### ఇంతియాజ్ బలాలు..

- దివంగత డాక్టర్ ఇస్మాయిల్ స్వయాన అల్లుడు కావడం. మెజార్టీ ఓటర్లు ఉన్న ముస్లిం మైనార్టీ సామాజికవర్గానికి చెందిన వ్యక్తి కావడం.. ప్రస్తుత ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్‌పై ప్రజల్లో ఉన్న తీవ్ర వ్యతిరేక ప్రభావం ఈయనపై చూపకపోవడం.

- **బలహీనతలు..!:**

- రాజకీయాలకు పూర్తిగా కొత్త కావడం. వైసీపీ ప్రస్తుత ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి వర్గాలను సమన్వయం చేసుకోవడంలో విఫలం కావడం. ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి వర్గాలు సహకరించకపోవడం

## చేనేత నాయకుడికి అవమానం

**పెద్దాయన వద్ద బోరున విలపించిన పరిస్థితి నాకే దిక్కులేదు.. సర్దుకుపొమ్మన వైనం**



**కర్నూలు, మే 5 (ఆంధ్రజ్యోతి):** ఎమ్మిగనూరులో వైసీపీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీలోనే ఉంటూ పెద్దాయనకు నమ్మినబంటుగా ఉన్న చేనేత నాయకుడిని తీవ్ర అవమానానికి గురి చేసినట్లు సమాచారం. 'నీవు మా ఇంటి దగ్గరకు రావద్దు.. నీ ప్రచారం మాకక్కర్లేదు' అంటూ అభ్యర్థి సోదరుడు తెగేసి తెప్పడంతో అవమానంతో ఆ నాయకుడు పెద్దాయన వద్దకు వెళ్లి బోరున విలపించినట్లు తెలిసింది. 'మా పరిస్థితే బాగలేదు.. మాగోడు ఎవరితో చెప్పుకోవాలి.. సర్దుకుపోవాలి' అని పెద్దాయనే చెప్పడంతో దిక్కుతోచని ఆ నాయకుడు బళ్లారికి వెళ్లిపోయి ఇటీవలే తిరిగి వచ్చినట్టు తెలిసింది. ఓ వైపు చేనేతలమని చెప్పుకుంటూ ఓట్లు అడుగుతూ అదే సామాజికవర్గానికి చెందిన నాయకులను తీవ్ర అవమానాలకు గురి చేయడం చర్చగా మారింది. దీనికితో తోడు ఆ అభ్యర్థిని ఓటమి భయం వెంటాడుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే అధిష్టానం సూచన మేరకు పెద్దాయన తన కొడుకు, అల్లుడిని ప్రచారానికి పంపుతున్నారని సమాచారం. అప్పటికీ ఓటమి భయం పోకపోవడంతో అభ్యర్థి సోదరుడు డబ్బు మూటలతో రంగంలోకి దిగి కౌన్సిలర్లు, గ్రామాల్లో చోటామోటా నాయకులకు రూ.2-5 లక్షల వరకు డబ్బు కట్టలు పడేసినట్లు తెలిసింది. మరోవైపు టీడీపీలోని అసంతృప్త నాయకులను రూ.లక్షలకు కొనుగోలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అదే క్రమంలో ఓటుకు రూ.2 వేల చొప్పున పంపిణీ చేసేందుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసుకున్నట్టు విశ్వసనీయ సమాచారం.

## వైసీపీ ఎమ్మెల్యేలపై జనాగ్రహం

**ఎమ్మెల్యేలు సాయి, బాలనాగిరెడ్డిల నిలదీత**

**తలలు పట్టుకుంటున్న రాంపురం రెడ్డి సోదరులు**



పెద్దకడుబూరు మండలం చిన్నకడుబూరులో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిని నిలదీస్తున్న మహిళలు

**కర్నూలు, మే 5 (ఆంధ్రజ్యోతి):** వైసీపీ ఎమ్మెల్యేలు జనాగ్రహానికి గురికాక తప్పడం లేదు. ఐదేళ్లలో ఎలాంటి అభివృద్ధి చేయకపోవడంపై నిలదీతలు ఎదుర్కొంటున్నారు. ఇందులో భాగంగానే శనివారం మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిని పెద్దకడుబూరు మండలం చిన్నకడుబూరు గ్రామస్థులు నిలదీశారు. జనాగ్రహం ఊహించని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి నోట మాట రాలేదు. అలాగే ఆదోని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డి కూడా ప్రజల నుంచి నిరసనలు ఎదుర్కొన్నారు. ఆదోని మండలం సంతెకూడ్లూరు గ్రామంలో ఎన్నికల ప్రచారానికి వెళితే.. తమ కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు లేవని, తాగునీరు ఇవ్వడం లేదని ప్రజలు ప్రచార రథాన్ని అడ్డుకున్నారు. ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు ఐదేళ్లు తమ సమస్యలు పట్టించుకోకుండా ఓట్లు కోసం వచ్చారా అని ప్రజలు నిలదీస్తుండడంతో రాంపురం రెడ్డి సోదరులు తలలు పట్టుకుంటున్నారు. పెద్దకడుబూరు మండలం చిన్నకడబూరు, రంగాపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఏ గ్రామానికి వెళ్లినా తాగునీరు, ముగురునీటి కాలువలు, రోడ్లు ఎక్కడని మహిళలు గట్టిగా నిలదీస్తున్నారు. చిన్నకడబూరు గ్రామంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ప్రచారంలో ఆ గ్రామానికి చెందిన సర్పంచ్ అనసూయమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు రాజేశ్వరి వర్గాల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. ఘర్షణకు దిగారు. సర్పంచ్ వర్గీయులు ఎమ్మెల్యే తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వైసీపీ జెండాకు నిప్పు పెట్టేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని చెదరగొట్టేందుకు లాఠీలకు పని చేప్పారు. ఓట్ల కోసం వచ్చి పోలీసులతో కొట్టిస్తారా..? రేపొద్దున పోలీసులతోనే ఓట్లు వేయించుకోండంటూ మహిళలు శాపనార్థాలు పెడుతూ ఇంటిదారి పట్టారు. ఆదివారం కూడా ఎమ్మెల్యేకు ప్రజల నుంచి తిరుగుబాటు తప్పలేదు. పెద్దకడుబూరు, జలవాడి, కంబలదిన్నె, చిన్నతుంబళం, బసలదొడ్డి గ్రామాల్లో ఎక్కడికి వెళ్లినా తాగునీటిపై ప్రజలు నిలదీశారు. ప్రజల నిలదీతలు పెరగడంతో గ్రామ నాయకులపై ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది.



లాఠీలతో గ్రామస్తులను చెదరగొడుతున్న పోలీసులు



# పత్తికొండ అండ ఎవరికో..






- ఏడు సార్లు టీడీపీ అభ్యర్థుల గెలుపు
- ఈసారి కేఈ శ్యాంబాబు, కంగాటి శ్రీదేవిల నడుమ పోరు


**పత్తికొండ, మే 5 :** పత్తికొండలో ఈసారి గెలుపు ఎవరన్న చర్చ జోరుగా సాగుతోంది. టీడీపీ నుంచి కేఈ శ్యాంబాబు, వైసీపీ నుంచి కంగాటి శ్రీదేవి పోటీ చేస్తున్నారు. గెలుపు కోసం టీడీపీ, వైసీపీలు హోరాహోరీగా పోటీ పడుతున్నాయి. 1955లో ఏర్పాటైన పత్తికొండ అసెంబ్లీ నుంచి మొదటి ఎమ్మెల్యేగా గుండ్లకొండ హనుమంతరెడ్డి కాంగ్రెస్ తరపున గెలుపొందారు. 1957లో స్వతంత్ర అభ్యర్థి లక్ష్మీనారాయణరెడ్డి, 1967 సీపీఎం అభ్యర్థి ఎర్రగుడి ఈశ్వర్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థులపై విజయం సాధించారు. 1962, 1972,1978 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా కురుబ సామాజిక వర్గానికి చెందిన కేబీ నరసప్ప విజయం సాధించారు. రాయలసీమ పరిరక్షణ సమితి చైర్మన్‌గా, చక్కర శాఖ మంత్రిగా ఆయన పని చేశారు.

బిగ్ ఫైట్



### టీడీపీకి కంచుకోటగా నిలిచిన పత్తికొండ

పార్టీ ఆవిర్భావం నుంచి పత్తికొండ నియోజకవర్గం టీడీపీకి కంచుకోటగా నిలిచింది. 1983 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తమ్మారెడ్డి విజయం సాధించగా 1985లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి మహాబలేశ్వరగుప్తా గెలుపొందారు. ఆయన గెలుపును జీర్ణించుకోలేక ప్రత్యర్థులు గెలిచిన రెండు నెలల్లోనే హత్య చేశారు. 1986లో జరిగిన ఉప ఎన్నికలో గుప్తా సతీమణి సుబ్బరత్నమ్మ టీడీపీ అభ్యర్థిగా గెలుపొంది అసెంబ్లీలో అడుగుపెట్టారు. 1989లో కాంగ్రెస్ అభ్యర్థి పి. శేషిరెడ్డి విజయం సాధించగా, 1994 నుంచి 2004 వరకు టీడీపీ అభ్యర్థిగా ఎస్వీ సుబ్బారెడ్డి వరుస విజయాలను అందుకున్నారు. వ్యవసాయ, రోడ్లు రవాణ శాఖ మంత్రిగా పని చేశారు. 2009లో కేఈ ప్రభాకర్, 2014 కేఈ క్రిష్ణమూర్తి టీడీపీ తరపున విజయం సాధించారు. రెవెన్యూ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రిగా కేఈ క్రిష్ణమూర్తి పనిచేశారు. ప్రస్తుతం టీడీపీ అభ్యర్థిగా కేఈ క్రిష్ణమూర్తి కుమారుడు కేఈ శ్యాంబాబు, ప్రస్తుత ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి బరిలో ఉన్నారు. పత్తికొండ పీఠం నీదా నాదా అంటూ ఇద్దరు ప్రచారంలో దూకుడు పెంచారు. సీపీఐ అభ్యర్థిగా పి. రామచంద్రయ్య పోటీలో ఉన్నారు.



### కేఈ బలాలు..

కేఈ శ్యాంబాబు తండ్రి కేఈ క్రిష్ణమూర్తి డిప్యూటీ సీఎం హోదాలో పత్తికొండ తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేయడం. బీసీ సామాజిక వర్గాలు అండగా ఉండడం.

**బలహీనతలు..**

పార్టీలో పని చేస్తున్న సీనియర్ నాయకులకు కొత్తగా వచ్చిన యువ నాయకులకు మధ్య కొన్ని గ్రామాల్లో సయోధ్య లేకపోవడం.

### శ్రీదేవి బలాలు..

ఎమ్మెల్యేగా పని చేసిన ఐదేళ్లకాలంలో గ్రామాల్లో సొంతంగా వర్గాలను ఏర్పాటు చేసుకోవడం. అసమ్మతి నాయకును బుజ్జగించి కలుపుకుని ముందుకు సాగడం.

**బలహీనతలు..**

ఐదేళ్ల కాలంలో అక్రమార్జనలు, భూకబ్జాలు, ఇసుక దందాలు. బంధువులకు, సొంత సామాజిక వర్గాలకు చెందిన వారికే పట్టం కట్టడం.

## గోడ దూకేద్దామా..?



ఎన్నికల వేళ పార్టీలు ఫిరాయించడం, రాత్రి రాత్రే కండువాలు మార్చేయడం సహజమే. అయితే ఇప్పుడు నామినేషన్ల ప్రక్రియ, పరిశీలన పూర్తి కావడంతో పాటు అభ్యర్థులు ఖరారయ్యారు. కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గంలో అధికారి పార్టీకి చెందిన పలువురు కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు గోడ దూకేయడానికి సిద్ధంగా ఉన్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే వైసీపీలో వర్గవిభేదాలు ఎక్కువయ్యాయి. నెల క్రితం ఇద్దరు కార్పొరేటర్లు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. రెండు రోజుల క్రితం నగరంలోని 11వ వార్డు కార్పొరేటర్ ఫరాజ్‌ఖాన్, సీనియర్ నాయకురాలు జమీలా బేగంలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వచ్చేది టీడీపీ ప్రభుత్వమేనని ముందుగానే దుకాణం సర్దుకుంటే మెరుగ్గా ఉంటుందని పలువురు చర్చించుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరో మూడు రోజుల్లో ఐదుగురు కార్పొరేటర్లు టీడీపీలో చేరే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

- కర్నూలు(న్యూసిటీ)

## ఆ ఓటర్లకు మరో అవకాశం




**కర్నూలు(కలెక్టరేట్), మే 5:** ఎలక్షన్ కమిషన్ తాజాగా ఓ కీలక ప్రకటన చేసింది. పోస్టల్ ఓటర్ల జాబితాలో పేర్లు లేని వారు ఓటు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించింది. తమ ఎన్నికల డ్యూటీ ఆర్డర్, గుర్తింపు కార్డును సంబంధిత ఫెసిలిటేషన్ సెంటర్‌కు తీసుకువెళ్లి ఓటు పొందవచ్చని తెలిపింది. ఇలాంటి వారి కోసం ఈ నెల 7,8 తేదీల్లో ఓటు వేయడానికి అవకాశం కల్పిస్తామని పేర్కొంది. ఈ సందర్భంగా కలెక్టర్ జి.సృజన ఆదివారం ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు ఓటర్ల జాబితాలో పేరు ఉండి, అనివార్య కారణాల వల్ల పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోలేకపోయిన వారి కోసం మరో అవకాశం కల్పించామన్నారు. ఏ నియోజకవర్గంలో ఓటు ఉంటే.. ఆ నియోజకవర్గం ఆర్వోకు 6, 7, 8 తేదీల్లో ఫామ్-12 దరఖాస్తు, ఎన్నికల డ్యూటీ ఆర్డర్‌లను సమర్పించి అక్కడే ఉన్న ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటు హక్కు వినియోగించుకోవచ్చని అన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి ఉద్యోగికీ పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని కల్పించడమే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామన్నారు. అన్ని ఫెసిలిటేషన్ సెంటర్లలో కనీస మౌలిక సదుపాయాలను, హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు చేశామని.. ఎన్నికల సిబ్బందికి ఇప్పటికే రెండు విడతల శిక్షణ ఇచ్చామని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చే ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పించామని కలెక్టర్ వెల్లడించారు.

# నంద్యాల

నంద్యాల, నందికొట్కూరు, శ్రీశైలం, పాణ్యం

## 'టీడీపీ రాగానే నంద్యాలలో అభివృద్ధి'



నంద్యాలలో ప్రచారం చేస్తున్న ఫరూక్, బ్రహ్మానందరెడ్డి

**నంద్యాల (నూనెపల్లె), మే 5:** టీడీపీ అధికారంలోకి రాగానే నంద్యాల నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తామని నంద్యాల అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. ఆదివారం నంద్యాలలోని 11, 12 వార్డుల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఫరూక్‌తో పాటు మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, ఎన్ఎండీ ఫాజిల్ పాల్గొన్నారు. ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల అభివృద్ధిని వైసీపీ నాయకులు అటకెక్కించి భూ కబ్జాలు, మట్టి, బియ్యం మాఫియా, అక్రమ మద్యం రవాణాలతో దోచుకున్నారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధితో పాటు వైసీపీ నాయకుల అవినీతి, అక్రమాలపై విచారణ జరిపిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎన్ఎండీ జహీర్, డాక్టర్ రవికృష్ణ, కౌన్సిలర్ ఖండే శ్యామ్‌సుందర్‌లాల్, ఆర్యవైశ్య ప్రముఖులు బింగుమళ్ల శ్యామ్‌సుందర్ గుప్తా, మారుతీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**టీడీపీలో చేరిక:** నంద్యాలలోని 7వ వార్డు ఫరూక్ నగర్ నుంచి వైసీపీ నాయకులతో పాటు, 50 కుటుంబాలు టీడీపీలో చేరాయి. టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## 'టీడీపీతోనే బలిజల సంక్షేమం'



మాట్లాడుతున్న టీడీపీ నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి

**నంద్యాల (నూనెపల్లె), మే 5:** రాష్ట్రంలో బలిజ, కాపుల సంక్షేమం, రాజకీయంగా సమన్యాయం టీడీపీతోనే సాధ్యమని నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, నంద్యాల అసెంబ్లీ అభ్యర్థి ఫరూక్ అన్నారు. నంద్యాలలోని ఓ ఫంక్షన్ హాలులో ఆదివారం బలిజ సంఘీయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వెదుర్ల రామచంద్రారావు అధ్యక్షతన సమావేశం జరిగింది. బైరెడ్డి శబరి ఎన్ఎండీ ఫరూక్, మాజీ మంత్రి, కాపు నాయకుడు రామచంద్రయ్య, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఏవీఆర్ ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షుడు డాక్టర్ రవికృష్ణ, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. శబరి, ఫరూక్ మాట్లాడుతూ కాపు కల్యాణ మండపం పూర్తిచేయడానికి కృషి చేస్తామని, రాజకీయ పదవుల్లో , నామినేటెడ్ పదవుల్లో జనాభా ప్రాతిపదికన బలిజలకు ప్రాధాన్యం కల్పిస్తామన్నారు. సంవత్సరానికి మూడువేల కోట్ల చొప్పున 5 సంవత్సరాలలో రూ.15 వేల కోట్లతోకాపు కార్పొరేషన్ ద్వారా సంక్షేమం పథకాలు, కార్యక్రమాలు చేస్తామన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన, బలిజ నాయకులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## 'పోచాను ఇంటికి పంపడానికి ప్రజలు సిద్ధం: బైరెడ్డి

**కొత్తపల్లి, మే 5:** రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించి మోసం చేసిన నంద్యాల పార్లమెంటు వైసీపీ అభ్యర్థి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిని ఇంటికి పంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. మండలంలోని ఎర్రమటం, ముసలిమడుగు గ్రామాల్లో ఆదివారం ప్రచారం చేశారు. బైరెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించకుండా, రైతులకు నష్ట పరిహారం చెల్లించకుండా మోసం చేసిందని మండిపడ్డారు. టీడీపీ ఎంపీగా శబరిని గెలిపిస్తే కొత్తపల్లి మండలంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామన్నారు. అంతేగాకుండా సిద్ధేశ్వరం వద్ద బ్రిడ్జి కం బ్యారేజీ నిర్మాణం కోసం శాయశక్తులా కృషి చేస్తామన్నారు. పోచా బ్రహ్మానందరెడ్డిని ఎంపీగా గెలిపిస్తే.. గత ఐదేళ్లలో చేసిన అభివృద్ధి లేదని, ఆయన నకిలీ విత్తనాలు అమ్ముకోవడానికే సరిపోయిందన్నారు. నాయకులు రామసుబ్బారెడ్డి, వెంకటరెడ్డి, పుల్లయ్యగౌడు, శ్రీనాథరెడ్డి, మల్లారెడ్డి, నాగశేషన్న, మాజీ ఎంపీపీ వెంకటేశులు, శివారెడ్డి, రామపుల్లారెడ్డి, గంగన్న, షఫీవుల్లా పాల్గొన్నారు.

## 'వైసీపీ పాలనలో అవస్థలు పడ్డ ప్రజలు'



ఆత్మకూరులో పర్యటిస్తున్న లక్ష్మీనరసింహ యాదవ్

**ఆత్మకూరు, మే 5:** ఐదేళ్ల వైసీపీ అరాచక పాలనతో రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలందరు అవస్థలు పడ్డారని కాంగ్రెస్ పార్టీ నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి లక్ష్మీనరసింహయాదవ్ అన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, రైతులు అన్నివర్గాల ప్రజలకు మేలు జరిగేలా పథకాలు ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో వెంట శ్రీశైలం నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి ఇస్మాయిల్ తదితరులు ఉన్నారు.


ఆంధ్రజ్యోతి
చిన్న ప్రకటన - పెద్ద స్పందన CLASSIFIEDS

**PLOT FOR SALE**
కర్నూలు జిల్లా, పసుపుల / B. తాండ్రపాడు గ్రామ పరిధిలో గల సర్వే నెం: 20/1ఎ1, ప్లాట్ నెం :692 సైజ్ 40x60 గల ప్లాటు అమ్మకమునకు కలదు. సంప్ర. నల్లమల రాజేష్: 90306 84949.
AJL-180495

**ADMISSIONS**
R.R. క్రిస్టియన్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, కర్నూలు నందు B.Sc (N), P.B. B.Sc (N)/ GNM (స్టాఫ్ నర్స్) & MSRR కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి, కర్నూలు నందు (ఫిజియోథెరపి డాక్టర్) కోర్స్ కొరకు మేనేజ్‌మెంట్ కోటా సీట్లు కొరకు సంప్ర : 94402 89937.
AJL-186257

**బంగారం కొనబడును**
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర॥ 7382114647
AJA-176994

**దుర్గాదేవి జ్యోతిష్యపీఠం**
దుర్గాదేవి జ్యోతిష్యపీఠం : S.V. రాఘవేంద్రజోషి, పునర్వివాహం, దాంపత్య సమస్యలు, అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులు, విదేశీయానం, స్త్రీ ప్రేమ, వశీకరణం, ప్రతి సమస్యకు అంజనం, హోమాలతో 2 రోజుల్లో శాశ్వత పరిష్కారం. ✆ 6364 999 444
AJB-046

FOR ADVERTISEMENTS CONTACT.
Cell: 99854 11369

**పాఠకులకు ముఖ్య గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటన దారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి


# వైసీపీని ఇంటికి సాగనంపుదాం: మాండ్ర

**నందికొట్కూరు రూరల్, మే 5:** రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగించిన వైసీపీని ఇంటికి సాగనంపుదామని టీడీపీ నంద్యాల లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి అన్నారు. ఆదివారం అల్లూరు గ్రామంలో శివానందరెడ్డి సమక్షంలో మిడుతూరు మండల కన్వీనర్ ఖాతా రమేశ్ రెడ్డి, రోళ్ళపాడు మాజీ సర్పంచ్ రామస్వామి రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ వైసీపీ నాయకుడు డాక్టర్ పేరెడ్డి ప్రభాకరరెడ్డి టీడీపీలో చేరారు. మాండ్ర టీడీపీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

● వడ్డెమాను గ్రామ వైసీపీ నాయకులు మాండ్ర సమక్షంలో సత్యంరెడ్డి, నాగేశ్వర రెడ్డి, విజయుడు, బోయ దిలీప్, గజేంద్రనాయుడు, సర్పంచ్ రామచంద్రుడు, వెంకటరాముడు ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. టీడీపీలో చేరిన వారిలో ప్రదీప్ కుమార్, సామన్న, నిరంజన్, ప్రేమ రాజు, అశోక్, సురేంద్ర, అంజి, తదితరులు ఉన్నారు.

● ప్రాతకోట గ్రామ వైసీపీ నాయకులు మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో మండల కన్వీనర్ మహేశ్వరరెడ్డి, గ్రామ నాయకులు శేషు, బాలీశ్వర గౌడ్, శంకర్ ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. టీడీపీలో చేరిన వారిలో వసంత్ తదితరులు ఉన్నారు.

**మిడుతూరు:** ప్రతి ఓటరు సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని టీడీపీ నంద్యాల లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌చార్జి మాండ్ర శివానంద రెడ్డి కోరారు. మండలంలోని తిమ్మాపురం, బైరాపురం, వీపనగండ్ల గ్రామాల్లో మండల కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రోడ్ షో నిర్వహించారు. మేనిఫెస్టో గురించి వివరించారు. కార్యక్రమంలో నాయకులు వెంగళ్‌రెడ్డి, చాకర్‌వలి, మనోహర్ రెడ్డి, జాకీర్ హెశేన్, శివరామి రెడ్డి, సర్వోత్తమ రెడ్డి, స్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నందికొట్కూరు:** నందికొట్కూరులోని 29వ వార్డులో టీడీపీ నాయకుడు మాండ్ర లింగారెడ్డి ప్రచారం చేశారు. కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, గోవర్ధనగిరి, అచ్చన్న, వెంకటేశ్వర్లు తదితర నాయకులు పాల్గొన్నారు.

**పగిడ్యాల:** మండలంలోని లక్ష్మాపురం, పగిడ్యాల, బీరవోలు, సంకిరేణిపల్లె గ్రామాల్లో ఆదివారం రాత్రి ఎన్నికల ప్రచారంలో బాగంగా రోడ్‌షో నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పలుచాని మహేశ్వరరెడ్డి, మద్దిలేటి గౌడ్, గోవిందు, దామోదర్‌రెడ్డి, వాసురెడ్డి, శ్రీనివాసులు ఉన్నారు.

● టీడీపీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతారని టీడీపీ నాయకులు బండి జయరాజు, లోకనందరెడ్డి అన్నారు. మండలంలోని నెహ్రూనగర్ గ్రామంలో ఆదివారం ప్రచారం చేశారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గిత్తా జయసూర్య, ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. నాయకులు రామస్వామి, నాగరాజు, నరసింహరెడ్డి తదితరులు ఉన్నారు.

**జూపాడుబంగ్లా:** సూపర్-6 పథకాలు పేద, మధ్యతరగతి కుటుంబాలకు లబ్ధిచేకూరుతుందని, టీడీపీని గెలిపించాలని నందికొట్కూరు ఎమ్మెల్యే అభ్యర్థి గిత్తా జయసూర్య కోరారు. మండలంలోని తర్తూరు గ్రామంలో ఆదివారం సాయంత్రం ఎన్నికల శంఖారావం పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. తర్తూరు గ్రామంలో ప్రచారం చేశారు. టీడీపీని గెలిపించాలని పిలుపునిచ్చారు. నాయకులు రామ్మోహన్‌రెడ్డి, రమణారెడ్డి, హనుమంతరెడ్డి, శ్రీనివాసగౌడు, పుల్లన్న తదితరులు పాల్గొన్నారు.



అల్లూరులో మాండ్ర సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు



తిమ్మాపురంలో రోడ్ షో నిర్వహిస్తున్న మాండ్ర శివానంద రెడ్డి



తర్తూరు గ్రామంలో పర్యటిస్తున్న జయసూర్య, టీడీపీ నాయకులు



నందికొట్కూరులోని 29వ వార్డులో లింగారెడ్డి ప్రచారం

# ఈ ఎన్నికల్లో వైసీపీ భూస్థాపితం : బుడ్డా

**ఆత్మకూరు, మే 5:** వచ్చే ఎన్నికల్లో వైసీపీ భూస్థాపితం కావడం ఖాయమని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని నంద్యాల టర్నింగ్ నుంచి కొత్తపేట, గొల్లపేట, ఎస్బీజీపాలెం, ఏబీఎంపాలెం, పెద్దబజారు, తోటగేరి, తిక్కయ్యస్వామిదర్గా, అప్పారావువీధి మీదుగా పాతబస్టాండ్ వరకు రోడ్ షో నిర్వహించారు. బుడ్డా మాట్లాడుతూ గత ఎన్నికల్లో అనేక తప్పుడు హామీలతో ఎమ్మెల్యేగా గెలిచిన శిల్పా చక్రపాణిరెడ్డి ప్రజలకు ఇచ్చిన ఏఒక్క హామీని నెరవేర్చలేదని మండిపడ్డారు. పైగా టీడీపీ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను తానే చేసినట్లు గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. సోదరభావంతో కలిసిమెలిసి ఉన్న హిందూ, ముస్లింల అమాయకులను జైళ్లకు పంపించిన ఘనుడు శిల్పా అని విమర్శించారు. ఇలాంటి నాయకులను ఎన్నుకుంటే నష్టపోయేది ప్రజలేనని గుర్తుచేశారు. కాగా ఎక్కడి నుంచి వలసొచ్చిన శిల్పాకు ఇక్కడి ప్రజల కష్టాలేవి తెలియని, తాను పక్కనే ఉన్న వేల్పనూరు బిడ్డనని ఇక్కడి ప్రజల కష్టాలేంటో తనకు తెలుసని గుర్తుచేశారు. టీడీపీ అధికారంలోకి వస్తే ఆత్మకూరు పట్టణంలో శాశ్వతంగా తాగునీటి సమస్యను పరిష్కరించడమే కాకుండా పేదలకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం తథ్యమని అన్నారు.

**జగన్‌కు మళ్లీ అధికారం ఇస్తే బుగ్గిపాలే: ఏరాసు**

జగన్‌కు మళ్లీ అధికారం ఇస్తే ప్రజల భవిష్యత్ బుగ్గిపాలేనని మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి అన్నారు. ఐదేళ్లలో సీఎం జగన్ రూ.13లక్షల కోట్లను అప్పు చేసి ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా రూ.2.75లక్షలు ఇచ్చానని చెబుతున్నప్పటికీ మిగతా సొమ్మును ఏం చేశారని ప్రశ్నించారు. జగన్ పాలనలో పంచభూతాలను వదలకుండా దోచుకున్నారని వివరించారు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్, గంజాయ్ మాఫీయాలతో అడ్డగోలుగా సంపాదించుకున్నారని విమర్శించారు. ప్రత్యేకించి ముస్లిం మైనార్టీలకు సీఎం జగన్ తీరని ద్రోహం చేశారని ఆరోపించారు. శ్రీశైలం ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ వంగాల శివరామిరెడ్డి, మాజీ సర్పంచ్ కంచర్ల గోవిందరెడ్డి, నాయకులు కలిముల్లా, శివప్రసాద్‌రెడ్డి, వేణుగోపాల్, అబ్దుల్లాపురం బాషా, నాగూర్‌ఖాన్, కిష్టయ్య, సుబ్బయ్య, రామ్మూర్తి, కొండలరావు, రవీంద్రనాయక్ తదితరులు ఉన్నారు.

**వెలుగోడు:** మండలంలోని వేల్పనూరు బుడ్డా శైలజ ప్రచారం చేశారు. వెలుగోడులోని గాంధీ నగర్, పాత ఎస్సీ కాలనీ మారెమ్మ గుడి కాలనీలలో బుడ్డా శైలజ సోదరి రమాదేవి సీపీ నగర్, ద్వారాకా నగర్‌లో టీడీపీ, బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర రెడ్డి, ఎంపీ బైరెడ్డి శబరిని గెలిపించాలని కోరారు. ఖలీల్, మాజీ ఎంపీపీ ఎల్లాల కృష్ణుడు, సీతమ్మ, ఎమ్మార్పీఎస్ నాయకులు రామకృష్ణ, రవికుమార్, శంకర్‌రెడ్డి, ముర్తుజా, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

**శ్రీశైలం:** శ్రీశైలం టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి తనయురాలు మేఘనారెడ్డి ఆదివారం సుండిపెంటలోని పాలిటెక్నిక్ కళాశాల కాలనీలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ప్రజల సమస్యలను తెలుసుకుని టీడీపీ అధికారంలోనికి రాగానే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కూటమి నాయకులు యుగంధర్‌రెడ్డి, వెంకటరమణ, రామసుబ్బారెడ్డి, శ్రీనివాసులు, సాయిరాం, సోమిశెట్టి మల్లికార్జున, కన్నయ్య, ఉమామహేశ్వరరావు, ప్రవీణ్‌తేజ, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో ప్రజలకు అభివాదం చేస్తున్న బుడ్డా, ఏరాసు



భారీగా హాజరైన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు



వేల్పనూరులో ప్రచారం నిర్వహిస్తున్న బుడ్డా శైలజ



సుండిపెంటలో ప్రచారం చేస్తున్న మేఘన రెడ్డి

## వైసీపీ భూ బకాసురులకు ఓటుతో బుద్ధి చెప్పండి

● చెట్లమల్లాపురం, నాయకల్, కొంగనపాడు, ఉలిందకొండ ఎన్నికల ప్రచారంలో గౌరు చరిత. బైరెడ్డి శబరి

**కల్లూరు, మే 5:** పాణ్యం నియోజకవర్గంలో వైసీపీ భూబకాసురులకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని పాణ్యం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరిత, నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి పిలుపు నిచ్చారు. ఆదివారం కల్లూరు మండలం చెట్లమల్లాపురం, నాయకల్, కొంగనపాడు, ఉలిందకొండ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గౌరు చరిత, బైరెడ్డి శబరి మాట్లాడు తూ చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక విధ్వంస పాలనతో రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లా జనసేన అధ్యక్షుడు చింతా సురేష్, మండల కన్వీనర్ డి.రామాంజనేయులు, మాజీ ఎంపీపీ వాకిటి మాధవి తదితరులు పాల్గొన్నారు.

**టీడీపీలో చేరిక:** ఉలిందకొండ గ్రామానికి చెందిన వైసీపీకి చెందిన 20 కుటుంబాలు గౌరు చరిత సమక్షంలో టీడీపీలో చేరారు.

**టీడీపీ కూటమి గెలుపు ఖాయం: గౌరు జనార్దన్‌రెడ్డి**

రాష్ట్రంలో టీడీపీ కూటమి అభ్యర్థుల గెలుపు ఖాయమని పాణ్యం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరిత తనయుడు గౌరు జనార్దన్‌రెడ్డి అన్నారు. ఆదివారం కల్లూరు అర్బన్ 34వ వార్డు నిర్మల్‌నగర్, 41వ వార్డు నాగేంద్రనగర్, శిల్పా నందనవనంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించి టీడీపీ సూపర్‌సిక్స్ పథకాలను వివరించారు.



ఉలిందకొండలో మాట్లాడుతున్న గౌరు చరిత

## 'నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు'

**నంద్యాల క్రైం, మే 5:** నంద్యాల సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో 30-పోలీస్ యాక్ట్ అమలులో ఉందని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని డీఎస్పీ ఎన్.రవీంద్రనాథ్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. నంద్యాల పట్టణంలోని అన్ని పోలీస్ స్టేషన్లతోపాటు మహానంది, బండిఆత్మకూరు, గోస్పాడు, పాణ్యం, గడివేముల పోలీస్‌స్టేషన్ల పరిధిలో 30-పోలీస్ ఆక్ట్ అమల్లో ఉన్నందున ఎవరైనా ఏవైనా సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఉత్సవాలు, ధర్నాలు, రాస్తారోకోలకు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని తెలిపారు. సభలు, ఊరేగింపులు, బహిరంగ సభలను నియంత్రించకపోతే శాంతిభద్రతలకు భంగం వాటిల్లడంతోపాటు ప్రజాజీవనానికి ప్రమాదం, ఆస్తులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు.

## గిరిజన గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**పాణ్యం, మే 5:** పాణ్యంలోని ఏపీ గిరిజన గురుకల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్న ప్రిన్సిపాల్ కృష్ణానాయక్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ 3వ తరగతిలో ఎస్టీలకు 30 సీట్లు, ఎస్సీలకు 5 సీట్లు, బీసీలకు 2 సీట్లు, ఓసీలకు ఒకసీటు, ఏఈక్యూలకు ఒక సీటు, పీటీజీలకు ఒక సీటు కేటాయించినట్లు తెలిపారు. 4వ తరగతిలో 26 సీట్లు, 5లో 26 సీట్లు, 6లో 21 సీటు, 7లో 9సీట్లు, 8లో 8 సీట్లు, 9వ తరగతిలో 15 సీట్లు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. వీటిని ఎస్టీ విద్యార్థులకు కేటాయించినట్లు తెలిపారు. ఈనెల 20 లోపు దరఖాస్తులు పాఠశాలలో అందజేయాలన్నారు. నంద్యాల జిల్లాకు చెందిన విద్యార్థులు అర్హులని, లాటరీ పద్ధతిలో ఎంపిక చేస్తామని చెప్పారు. వివరాలకు 9959758919, 9441689284, 9963656428 నెంబర్లతో సంప్రదించాలని కోరారు.

## ప్రశాంతంగా 'నీట్'

**పాణ్యం, మే 5:** వైద్య విద్య ప్రవేశానికి నిర్వహించిన నేషనల్ ఎలిజిబిటీ కం ఎంట్రెన్స్ టెస్ట్ (నీట్) ఆదివారం ప్రశాంతంగా జరిగింది. నంద్యాల, పాణ్యం మండలాలలోని ఆర్జీఎం ఇంటర్‌నేషనల్ స్కూల్, ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్షలు జరిగాయని పరీక్షల కోఆర్డినేటర్ నయీమా తెలిపారు. ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో 648 మందికి గానూ 630 మంది, ఆర్జీఎం ఇంటర్‌నేషనల్ స్కూల్‌లో 708 మందికి గాను 685 మంది హాజరయ్యారని చెప్పారు. పాణ్యం సీఐ నల్లప్ప, ఎస్ఐ అశోక్ ఆధ్వర్యంలో బందోబస్తు చేపట్టారు.

## రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయిని మృతి



భవానీ లీలావతి (ఫైల్)

**మహానంది, మే 5:** మహానంది మండలం ఎం.తిమ్మాపురం జడ్పీ పాఠశాల తెలుగు పండితురాలు భవానీ లీలావతి (58) రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వివరాలివీ.. మూడు రోజుల క్రితం భవానీ లీలావతి జడ్చర్లలో ఉన్న తన కుమారుడి వద్దకు వెళ్లారు. శనివారం ఉదయం జడ్చర్ల సమీపంలోని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం హైదరాబాద్ వెళ్లడానికి జడ్చర్ల బస్టాండ్ వెళ్లడానికి ఆటో ఎక్కుతుండగా లారీ ఢీ కొనడంతో ఆమె తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స కోసం కర్నూలు ఆసుపత్రికి తరలించారు. కోలుకోలేక అదే రోజు సాయంత్రం మృతి చెందారు. అక్కడి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. నంద్యాలలోని ఉపాధ్యాయిని నివాసంలో మృతదేహానికి టీడీపీ నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరితో పాటు పలువురు ఉపాధ్యాయిలు, కవులు నివాళి అర్పించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయినిగా మూడు పర్యాయాలు అవార్డులను అందుకున్నారు. కవిగా కూడా గుర్తింపు పొందారు.

## వైసీపీని చిత్తుగా ఓడించాలి

● ఆలిండియా పెన్షనర్స్ అసోసియేషన్ పిలుపు



మాట్లాడుతున్న పూర్ణచంద్రారావు

**నంద్యాల (నూనెపల్లె/రూరల్), మే 5:** ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు, ఓటు అనే ఆయుధంతో వైసీపీని చిత్తుగా ఓడించాలని ఆలిండియా పెన్షనర్స్ అసోషియేన్ ప్రధాన కార్యదర్శి, ఏపీఎన్జీవో సంఘం మాజీ అధ్యక్షుడు పూర్ణచంద్రరావు పిలుపునిచ్చారు. జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడించండి అనే నినాదంతో ఆదివారం నంద్యాలలో సమావేశం నిర్వహించారు. టీడీపీ నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, నంద్యాల అసెంబ్లీ అభ్యర్థి ఫరూక్‌లను కలిసి మద్దతు తెలిపారు. కరపత్రాలను వారు విడుదల చేశారు. పూర్ణచంద్రారావు మాట్లాడుతూ పెన్షనర్లకు, ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను, సౌకర్యాలను వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిందని, దీంతో రాష్ట్రంలో కూటమికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని చెప్పారు. వైసీపీ పాలనలో ఉద్యోగులు, పెన్షనర్లను నిలువునా మోసం చేసిందని ఆయన ధ్వజమెత్తారు. దళితులకు సంబంధించిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేసిందని, దళితులంతా ఏకమై వైసీపీని బంగాళాఖాతంలో కలపాలని పిలుపునిచ్చారు. ఏపీ ఎన్జీవో మాజీ అధ్యక్షుడు గురువయ్య, ఏపీ సచివాలయ సంఘం మాజీ అధ్యక్షుడు విజిడం చౌదరి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఎన్జీలో సంఘం క్రిష్టఫర్, ఉమ్మడి జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శిల్పాపై ఆర్వోకు ఫిర్యాదు

**ఆత్మకూరు, మే 5:** శ్రీశైలం నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల వైసీపీ అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డిపై ఆదివారం టీడీపీ నాయకులు కంచర్ల గోవిందరెడ్డి, శాకమూరి గిరిరాజు, శివప్రసాద్‌రెడ్డి రిటర్నింగ్ ఆఫీసర్ సుధారాణికి ఫిర్యాదు చేశారు. వారు మాట్లాడుతూ బండిఆత్మకూరు మండలంలోని జీసీ లింగాపురం గ్రామంలో ఎమ్మెల్యే శిల్పా చేపట్టిన ఎన్నికల ప్రచారంలో టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డిపై పరుష పదజాలాన్ని ప్రయోగించడమే కాకుండా ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసేలా వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. ఎన్నికల నియామవళిని ఉల్లంఘించి బెదిరింపులకు పాల్పడిన ఎమ్మెల్యే శిల్పా అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలని కోరారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ ఆఫీసర్ మాట్లాడుతూ ఫిర్యాదును పరిశీలిస్తామని చెప్పారు.

## అన్నదాన పథకానికి విరాళం

**మహానంది, మే 5:** మహానంది క్షేత్రంలో భక్తుల కొరకు దేవస్థానం అమలు పరుస్తున్న నిత్యాన్నదాన పథకానికి నెల్లూరుకు చెందిన వాకాటి చాందినిరెడ్డి రూ.1,00,116 విరాళం అందచేసినట్లు ఆలయ పర్యవేక్షకుడు శశిధర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ప్రధాన ఆలయాల్లో పూజలు నిర్వహించిన అనంతరం దాత ఆలయం ప్రాంగణంలోని ఆశీర్వాద మంటపంలో చెక్కును అందజేసారని చెప్పారు. కార్యక్రమంలో దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ నూరే హరినాథ్ పాల్గొన్నారు.

## డోన్

డోన్, ఆళ్లగడ్డ, బనగానపల్లె

### టీడీపీతోనే ముస్లింల సంక్షేమం: బైరెడ్డి శబరి



మాట్లాడుతున్న టీడీపీ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి

**బేతంచెర్ల, మే 5:** రాష్ట్రంలో ముస్లిం మైనార్టీ ప్రజల సంక్షేమం, అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, డోన్ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ షరీఫ్ అన్నారు. ఆదివారం పట్టణ శివారులోని పలక చింతమాను అంజనేయ స్వామి దేవాలయం పక్కన ఉన్న ఫంక్షన్ హాలులో టీడీపీ ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం జాకీరుల్లా బేగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బైరెడ్డి శబరి మాట్లాడుతూ గత టీడీపీ హయాంలో రంజాన్ తోఫా, వివిధ సంక్షేమపథకాలు ముస్లిం మైనార్టీ ప్రజలకు టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు అందజేశారన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రజలపై పన్నుల భారం మోపిందన్నారు. అనంతరం కోట్ల మాట్లాడుతూ టీడీపీ హయాంలో ముస్లిం మైనార్టీ ప్రజల సంక్షేమానికి అభివృద్ధికి వివిధ సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ షరీఫ్ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల విద్యాభివృద్ధికి టీడీపీ ఎంతో కృషి చేసిందన్నారు. ఈ సమావేశంలో టీడీపీ మండల కన్వీనర్ నాగయ్య, పట్టణ పార్టీ అధ్యక్షురాలు ప్రసన్నలక్ష్మి, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి, ముస్లిం మైనార్టీ ప్రధాన కార్యదర్శి వలి, తిరుమలేష్ చౌదరి, జావాజీ వెంకటేశ్వర్లు, ఎంఎస్ జక్రియ పాల్గొన్నారు.

### బావమరిది దాడిలో బావ మృతి

**రుద్రవరం, మే 5:** రుద్రవరం గ్రామంలో ఆదివారం రోకలిబండతో బావమరిది దాడి చేయడంతో బావ మృతి చెందారు. వివరాలివి.. శనివారం రాత్రి చిటికెల కిరణ్(29), ఆయన భార్య ప్రణతి గొడవపడ్డారు. ప్రణతి తన సోదరుడైన పగిడి శ్రీనివాసులుకు ఫోను చేసి విషయం చెప్పారు. దీంతో శ్రీనివాసులు రుద్రవరం గ్రామానికి వచ్చి బావపై దాడి చేశారు. ఈ దాడిలో కిరణ్ గాయపడగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యసేవలు అందుకున్న తర్వాత తిరిగి ఇంటికి వచ్చిన తర్వాత మృతి చెందారు. దొర్నిపాడు మండలం డబ్ల్యూ కొత్తపల్లె గ్రామానికి చెందిన ప్రణతితో సుమారు ఏడాది క్రితం కిరణ్‌తో వివాహమైంది. సీఐ చంద్రబాబు సఘనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. కిరన్ తల్లి భాగ్యమ్మ ఫిర్యాదు శ్రీనివాసులుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆళ్లగడ్డకు తరలించినట్లు తెలిపారు.

### వైసీపీ వర్గాల మధ్య ఘర్షణ

**ప్యాపిలి, మే 5:** మండలంలోని వెంగళాంపల్లి గ్రామంలో ఆదివారం వైసీపీ వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. గ్రామానికి చెందిన ఎంపీటీసీ మెంబరు రామానాయుడు తన అనుచరులతో ఎస్సీ కాలనీలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పలువురు కాలనీ వాసులు తాగునీటి సమస్యపై నిలదీశారు. దీంతో ఎంపీటీసీ మూడు రోజుల్లో కాలనీలో కొళాయిలు ఏర్పాటు చేసి నీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచు రంగస్వామి వర్గీయులు ఎస్సీ కాలనీకి వెళ్లారు. సర్పంచుకు తెలియకుండా నీటి సమస్య పరిష్కారంపై ఎలా హామీ ఇస్తావని ఎంపీటీసీని ప్రశ్నించారు. దీంతో ఇరు వర్గాల మధ్య మాటా మాట పెరిగి ఘర్షణకు దిగారు. ఈ ఘటనపై ఎస్ఐ జగదీశ్వరరెడ్డిని వివరణ కోరగా విషయం తమ దృష్టికి రాలేదని తెలిపారు.

### రైతు సమస్యలను గాలికొదిలేసిన ప్రభుత్వం

**బనగానపల్లె, మే 5:** రైతుల సమస్యలను వైసీపీ ప్రభుత్వం గాలికొదిలేసిందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాటసాని చంద్రశేఖర్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం బనగానపల్లె మండలం కైప గ్రామంలో కాటసాని చంద్రశేఖర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, రఘునాథరెడ్డిలతో కలసి ఇంటింటి ప్రచారం చేసి సూపర్ సిక్స్ పథకాలను గురించి వివరించారు. మద్దిలేటి, రాజు, వెంకటస్వామి, సుబ్బరాయుడు, వెంకటరాముడు, యువరాజు పాల్గొన్నారు.

### కొలిమిగుండ్లలో పోలీసు కవాతు

**కొలిమిగుండ్ల రూరల్:** గ్రామాల్లో ఎన్నికల పేరుతో అలజడులు సృష్టిస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని ట్రైనీ డీఎస్పీ రఘువీరా, కొలిమిగుండ్ల సీఐ గోపినాథ్‌రెడ్డి హెచ్చరించారు. మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన గోర్విమానుపల్లె, పేట్నికోట, అంకిరెడ్డిపల్లె, చింతలాయపల్లె, కొలిమిగుండ్ల గ్రామాల్లో కేంద్ర బలగాలతో పోలీసులు కలిసి కవాతు నిర్వహించారు. ట్రైనీ డీఎస్పీ మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా ఎన్నికల్లో తమ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు.

**చాగలమర్రి:** గ్రామాల్లో సార్వత్రిక ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ రమణయ్య హెచ్చరించారు. ఆదివారం సాయంత్రం ముత్యాలపాడు, చాగలమర్రి గ్రామాల్లో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలన్నారు.

### స్ట్రాంగ్ రూమ్‌ల పరిశీలన

**డోన్(రూరల్), మే 5:** పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ను జనరల్ అబ్జర్వర్, ఐఏఎస్ అధికారి పంకజ్ కుమార్ ఆదివారం పరిశీలించారు. అలాగే ఈవీఎంలు, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్లు, కమిషనింగ్ జరుగుతున్న ప్రక్రియను ఆయన పరిశీలించారు. డోన్ ఆర్వో మహేశ్వరరెడ్డి, తహసీల్దార్ మాధవకృష్ణారెడ్డి ఉన్నారు.

### వ్యక్తిపై కేసు నమోదు

**ఉయ్యాలవాడ, మే 5:** మండలంలోని ఇంజేడు గ్రామానికి చెందిన గోపిరెడ్డి హరిప్రసాద్‌రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామాంజనేయరెడ్డి ఆదివారం తెలిపారు. తనను కొట్టి గాయపరిచినట్లు అదే గ్రామానికి చెందిన తలారి సుబ్బరాయుడు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.


ఆంధ్రజ్యోతి చిన్న ప్రకటన - పెద్ద స్పందన CLASSIFIEDS

**PLOT FOR SALE**
కర్నూలు జిల్లా, పసుపుల / B. తాండ్రపాడు గ్రామ పరిధిలో గల సర్వే నెం: 20/1ఎ1, ప్లాట్ నెం :692 సైజ్ 40x60 గల ప్లాటు అమ్మకమునకు కలదు. సంప్ర. నల్లమల రాజేష్: 90306 84949.
AJL-180495

**ADMISSIONS**
R.R. క్రిష్టియన్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, కర్నూలు నందు B.Sc (N), P.B. B.Sc (N)/ GNM (స్టాఫ్ నర్స్) & MSRR కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి, కర్నూలు నందు (ఫిజియోథెరపి డాక్టర్) కోర్స్ కొరకు మేనేజ్‌మెంట్ కోటా సీట్లు కొరకు సంప్ర : 94402 89937.
AJL-186257

**బంగారం కొనబడును**
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర॥ 7382114647
AJA- 176994

**దుర్గాదేవి జ్యోతిష్యపీఠం**
» దుర్గాదేవి జ్యోతిష్యపీఠం : S.V. రాఘవేంద్రజోషి, పునర్వివాహం, దాంపత్య సమస్యలు, అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులు, విదేశీయానం, స్త్రీ ప్రేమ, వశీకరణం, ప్రతి సమస్యకు అంజనం, హోమాలతో 2 రోజుల్లో శాశ్వత పరిష్కారం. ✆ 6364 999 444
AJB-046

FOR ADVERTISEMENTS CONTACT.
Cell: 99854 11369

**పాఠకులకు ముఖ్య గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లైయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటన దారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి


## ముస్లింల సంక్షేమమే టీడీపీ లక్ష్యం: బీసీ



మాట్లాడుతున్న బీసీ జనార్దన్‌రెడ్డి

**సంజామల, మే 5:** ముస్లిం మైనార్టీల సంక్షేమమే టీడీపీ లక్ష్యం అని బనగానపల్లె టీడీపీ అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. ఆదివారం సంజామల టీడీపీ కార్యాలయంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ మాట్లాడుతూ ఎన్డీఏ పొత్తుతో ముస్లిం మైనార్టీలకు ఇబ్బందులు తప్పవని, వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని కోరారు. 2014లో ప్రధాని వాజ్‌పేయిగా ఉన్నప్పుడు ఎన్‌డీఏతో పొత్తులో ఉన్న చంద్రబాబు ముస్లింలకు ఏమైనా ఇబ్బందులకు గురిచేశారా? అని బీసీ ప్రశ్నించారు. జగన్ మాయమాటలు చెప్పి ముస్లింల ఓట్లు వేయించుకొని వారిని దగా చేశారని అన్నారు. చంద్రబాబు సీఎంగా ఉన్నంతకాలం మసీదుల అభివృద్ధి, షాదీఖానాలకు ప్రత్యేక నిధులు, మసీదుల్లో నమాజులు చదివించే ఇమామ్, మౌజమ్‌లకు క్రమం తప్పకుండా వేతనాలు ఇచ్చారని అన్నారు. నిరుపేద ముస్లింలు వివాహాలు చేసుకునేందుకు దుల్హన్ పథకం, పవిత్రం రంజాన్ పండుగను జరుపుకునేందుకు రంజాన్ తోఫా తదితర పథకాలు చంద్రబాబు అందించారన్నారు. కార్యక్రమంలో పెండేకంటి కిరణ్ కుమార్, బెలుం సురేశ్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, తోట శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీటీసీ యూసుప్‌హుసేన్, రెడ్డి మగ్బుల్, పోలీస్ ఖాజా, కోడూరు పెద్దపుల్లయ్య, చిన్నశ్రీనివాసరెడ్డి, మల్కి హుసేన్ పాల్గొన్నారు.

**నవరత్నాలతో నవమోసాలు: బీసీ ఇందిరమ్మ**

**కోవెలకుంట్ల:** సీఎం జగన్ నవరత్నాలు పథకంలో నవమోసాలు చేశారని బనగానపల్లె టీడీపీ నాయకురాలు బీసీ ఇందిరమ్మ విమర్శించారు. ప్రజాగళంలో భాగంగా కోవెలకుంట్ల మండలంలోని అమడాల, సౌదరదిన్నె గ్రామాల్లో బీసీ ఇందిరమ్మ పాల్గొని మాట్లాడారు. అమ డాల మద్దిలేటి, సౌదరదిన్నె సుబ్బారెడ్డి, అభిరుచి మధు, గౌరుగారి రామ్మోహన్‌రెడ్డి, బండ్ల దస్తగిరి, సన్న, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

**వైసీపీకి పతనం తప్పదు**

**అవుకు:** సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి పతనం తప్పదని కునుకుంట్ల టీడీపీ నాయకులు గూడాల ప్రతాప్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డిలు అన్నారు. ఆదివారం ప్రజాగళం కార్యక్రమంలో పాల్గొనేందుకు కునుకుంట్లకు చేరుకున్న బనగా నపల్లె అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి బీసీ జనార్దన్‌రెడ్డి కూతురు మనోరమ, కోడలు బీసీ క్షీరారెడ్డి, బీసీ బాలతిమ్మారెడ్డి కూతురు మాధవికి గూడాల సోదరులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. గూడాల సోదరు లతో కలసి బీసీ కుటుంబ సభ్యులు కునుకుంట్ల, మన్నేరాయక్‌తండా, ఇస్రా నాయక్‌తండా, మర్రికుంట గ్రామాల్లో ఇంటింటా తిరిగి సూపర్‌సిక్స్ కరపత్రాలు అందించారు. కునుకుంట్ల గ్రామ ఉపసర్పంచ్ గూడాల రామకృష్ణారెడ్డి, నాగేశ్వరరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, కంబిరెడ్డి, పాల శ్రీనివాసులు, ఇస్మాయిల్ ఖాన్, జనసేన నాయకుడు హసన్‌ఖాన్ పాల్గొన్నారు.

**వైసీపీని ఇంటికి సాగనంపండి: బీసీ క్షీరారెడ్డి**

సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనం పండని బీసీ జనార్దన్‌రెడ్డి కోడలు బీసీ క్షీరారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం అవుకు మండలంలోని ఇస్రానాయక్ తండాలో ఆమె ప్రచారం చేశారు. టీడీపీ నాయకులు గూడాల ప్రతాప్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

**టీడీపీలో చేరిక**

**బనగానపల్లె:** బనగానపల్లె మండలం పలుకూరు, దేవనగర్‌కు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం 60 కుటుంబాలవారు టీడీపీలో చేరారు. ఆదివారం మాజీ ఎంపీపీ అంబాల రామకృష్ణారెడ్డి, చల్లామద్దిలేటి ఆధ్వర్యంలో వీరు పార్టీ మారారు. అలాగే కోవెలకుంట్ల మండలం కలుగొట్ల గ్రామానికి చెందిన 40 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి.

**బీసీ ఇందిరమ్మ సమక్షంలో ..** బనగానపల్లె పట్టణంలోని కొండపేట పీర్లచావిడి వీధికి చెందిన బాషా రెహమాన్, అన్వర్ జుబేదా, సైనాజ్, నబీసా, షేక్షావలి, అమ దాజైన్‌బీ తదితరులు బీసీ ఇందిరమ్మ సమక్షంలో ఆదివారం టీడీపీ కార్యాల యం ఆవరణలో పార్టీలో చేరారు. బీసి ఇందిరమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న జగన్ నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవ డానికి మహి ళలు ముందుకు రావాలన్నారు.

**సంజామల:** సంజామలలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. ఆదివారం బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి సంజామలకు వచ్చిన సందర్భంగా గ్రామ వైసీపీ నాయకుడు తోట శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ ఖాజా హుసేన్‌తోపాటు మరో 40 కుటుంబాలు టీడీపీలో చేరారు.





టీడీపీలో చేరిన వారితో బీసీ జనార్దన్‌రెడ్డి, అమడాలలో ప్రజాగళంలో మాట్లాడుతున్న బీసీ ఇందిరమ్మ, అవుకు మండలం కునుకుంట్లలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న బీసీ మనోరమ, బీసీ మాధవి

## జేబులు నింపుకోడానికే అప్పులు తెచ్చిన బుగ్గన

» అక్రమ సంపాదనతోనే సిమెంటు ఫ్యాక్టరీల కొనుగోలు
» డోన్ టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి



మాట్లాడుతున్న కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి

**డోన్, మే 5:** జేబులు నింపుకోడానికే మంత్రి బుగ్గన రాష్ట్రానికి రూ.లక్షల కోట్లు అప్పులు తీసుకువచ్చారని కేంద్ర మాజీ మంత్రి, టీడీపీ కూటమి డోన్ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం డోన్ మండలంలోని గోసానిపల్లె, వలసల, చింతలపేట, కొచ్చెర్వు గ్రామాల్లో మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ధర్మవరం సుబ్బారెడ్డితో కలిసి కోట్ల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక మంత్రి బుగ్గన ఢిల్లీ చుట్టూ తిరిగి తీసుకువచ్చిన అప్పుల్లో పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డాడని ధ్వజమెత్తారు. అక్రమంగా సంపాదించిన డబ్బుతోనే సిమెంటు ఫ్యాక్టరీలు మంత్రి కొనడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. డోన్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని బుగ్గన గొప్పలు చెప్పుకోవడం అబద్ధమని, ఏ గ్రామానికి వెళ్లినా మహిళలు తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పొదుపు మహిళలు ఎంతో కష్టపడి పోగు చేసుకున్న సొమ్ముకు వైసీపీ ప్రభుత్వం వడ్డీ ఇవ్వకుండా రూ.8వేల కోట్లు కాజేసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వలసల రామక్రిష్ణ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ టీఈ కేశన్నగౌడు, మాజీ ఎంపీపీ శేషఫణిగౌడు, ఓబులాపురం శేషిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసులు యాదవ్, సర్పంచ్ రేగటి అర్జున్ రెడ్డి, గోవిందరెడ్డి, గోసానిపల్లి మాజీ సర్పంచ్ శ్రీరాములు పాల్గొన్నారు.



టీడీపీలో చేరిన వారితో కోట్ల సుజాతమ్మ

● **వైసీపీ పాలనలో రాష్ట్రం దివాలా:** వైసీపీ పాలనలో రాష్ట్రం దివాలా తీసిందని మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ అన్నారు. ఆదివారం మండలంలోని గోసానిపల్లి, కొచ్చెర్వు, చింతలపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి కేఈ మాట్లాడారు.

**బలిజల అభివృద్ధి కృషి చేస్తా:** డోన్ నియోజకవర్గంలో బలిజల అభివృద్ధి కృషి చేస్తానని డోన్ టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని సాయి ఫంక్షన్ హాలులో మర్రి రమణ ఆధ్వర్యంలో నిర్వహించిన బలిజల ఆత్మీయ సమావేశానికి కోట్ల ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తమ కుటుంబం అన్ని మతాలను ఒకటిగానే చూస్తుందన్నారు. బలిజ భవన్ నిర్మిస్తానని బుగ్గన మాటలు చెప్పి మోసం చేయలేదా అని ప్రశ్నిం చారు. నాయకులు మర్రి గోవిందరాజ్, మాజీ జడ్పీటీసీ మోహన్ రెడ్డి, ఆలా మోహన్ రెడ్డి, మర్రి చక్రపాణి, ఐపీ శివ, శేఖర్ పాల్గొన్నారు.

**వ్యక్తిగత విమర్శలు చేస్తే.. కోట్ల**

**బేతంచెర్ల:** బుగ్గన తమ కుటుంబంపై వ్యక్తిగత విమర్శలు చేస్తే ఆయన చిట్టా విప్పాల్సి వస్తుందని డోన్ టీడీపీ కూటమి అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం బేతంచెర్ల పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 30 ఏళ్ల రాజకీయ కుటుంబం తమదని, ఎక్కడా అవినీతి అక్రమాలు చేయలేదన్నారు. బలపాలపల్లికి వచ్చిన కోట్ల సుజాతమ్మ నేర్పిన రాజకీయాన్ని బుగ్గన మరిచిపోయి తమపై దుష్ప్రచారానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. డోన్‌లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, తాను మంత్రిగా వచ్చిన తర్వాతనే అభివృద్ధి జరిగిందని చెప్పుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. రైల్వేస్టేషన్‌లో ఫ్లైఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయించినది తానేనని అన్నారు. తమ హయాంలో వేసిన రోడ్లపై తారు రోడ్లు వేసి అభివృద్ధి చేశానని బుగ్గన చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. కోట్ల సుజాతమ్మ గూటుపల్లెకు వచ్చి చట్ట విరుద్ధంగా నాటుసారా అమ్ముకోమని చెప్పారని అనడం ఎంతవరకు సమంజసమని ఆయన బుగ్గన ను ప్రశ్నించారు. సాగర్ సిమెంటు యాజమాన్యాన్ని అడ్డం పెట్టుకుని సిమెంటు ఫ్యాక్టరీని బుగ్గన సొంతం చేసుకున్నారన్నారు. అలాగే జాతీయ రహదారి నిర్మాణానికి తమ సమీప బంధువుల పేర్లపై రెండు సర్వే నెంబర్లలో తప్పుడు డాక్యుమెంట్లు పుట్టించారని ఆరోపించారు. ఈ సమావేశంలో బేతం చెర్ల టీడీపీ మండల కన్వీనర్ ఎల్ల నాగయ్య, పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మి, టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి, బుగ్గన ప్రభాకర్ రెడ్డి, తిరుమలేష్ చౌదరి, గౌరి రామిరెడ్డి పాల్గొన్నారు.

**భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలి: కోట్ల సుజాతమ్మ**

**డోన్:** ప్రజల ఆస్తులను లాక్కునే విధంగా వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన భూహక్కు చట్టాన్ని టీడీపీ ప్రభుత్వం రాగానే రద్దు చేస్తామని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. ఆదివారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో మల్లెంపల్లి ఎస్సీ కాలనీకి చెందిన మాదులు, రామాంజనేయులు, మరీశ్వరుడు, మురళి, నాగేంద్ర, మాధవశేఖర్, పెద్ద సుంకన్నతో పాటు 40 కుటుంబాలు కోట్ల సుజాతమ్మ సమక్షంలో టీడీపీలో చేరారు.

**ప్యాపిలి:** వచ్చే ఎన్నికల్లో టీడీపీని ఆదరిస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. ఆదివారం మండలలోని ప్యాపిలి, నల్లమేకలపల్లి గ్రామాల్లో ఆమె ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వై నాగేశ్వర రావుయాదవ్, టి శ్రీనివాసులు, చల్లా వీరాంజినేయులు, రామ్మోహన్‌యాదవ్, రాజశేఖర్ నాయుడు, చిన్ననరసింహులు, భాస్కర్‌నాయుడు, సత్యం పాల్గొన్నారు.



అవుకులో ప్రచారం చేస్తున్న చల్లా విజయభాస్కర్‌రెడ్డి

### టీడీపీ గెలుపు తథ్యం: చల్లా

**అవుకు, మే 5:** సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ గెలుపు తథ్యమని పార్టీ రాష్ట్ర కార్యదర్శి చల్లా విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ప్రజాగళంలో భాగంగా మొట్టరామిరెడ్డి, బత్తిన మద్దిలేటి గౌడ్‌లతో కలసి అవుకు పట్టణంలోని కొత్తకాల్వ, ఎస్సార్బీసీ కాలనీ, మూలమ్మ అరుగు కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

### సాయిబాబా ఆలయంలో పూజలు

**కొలిమిగుండ్ల రూరల్, మే 5:** కొలిమిగుండ్లలో వెలసిన షిరిడీ సాయిబాబా ఆలయంలో ఉమ్మడి రాష్ట్ర గనులు, భూగర్భశాఖ రిటైర్డ్ డైరెక్టర్ వీడీ రాజగోపాల్ ఆదివారం పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు రాంప్రసాద్ ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఆయన వెంట సోదరులు సాయిబాబా సేవాట్రస్ట్ అధ్యక్షుడు రామకిష్ణ, వీడీ నరేన్ ఉన్నారు.

### పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**డోన్(రూరల్), మే 5:** పట్టణంలోని పాతపేట సరస్వతి శిశు విద్యామందిర్ పాఠశాలకు చెందిన 1994-95 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. అప్పటి ప్రధానోపాధ్యాయురాలు విశాలాక్షమ్మ, భాస్కర్ రెడ్డి, నారాయణతో పాటు మిగతా ఉపాధ్యాయ బృందాన్ని సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. 30 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులు కలిసి ఆనందాన్ని పంచుకున్నారు.

### 'వైసీపీ పాలనలో ప్రజల అవస్థలు'



ఆత్మకూరులో పర్యటిస్తున్న లక్ష్మీనరసింహ యాదవ్

**ఆత్మకూరు, మే 5:** ఐదేళ్ల వైసీపీ అరాచక పాలనతో రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలందరు అవస్థలు పడ్డారని కాంగ్రెస్ పార్టీ నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి లక్ష్మీనరసింహయాదవ్ అన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, రైతులు అన్నివర్గాల ప్రజలకు మేలు జరిగేలా పథకాలు ఉన్నాయని చెప్పారు. కార్యక్ర మంలో వెంట శ్రీశైలం నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి ఇస్మాయిల్ తదితరులు ఉన్నారు.

## టీడీపీతోనే మహిళా సంక్షేమం: అఖిలప్రియ




బోడెమ్మనూరులో మాట్లాడుతున్న భూమా అఖిలప్రియ, చాగలమర్రిలో అఖిలప్రియ సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

**చాగలమర్రి, మే 5:** రాష్ట్రంలో టీడీపీతోనే మహిళా సంక్షేమం సాధ్యమని ఆళ్లగడ్డ టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియ అన్నారు. ఆదివారం ముత్యాలపాడు బస్టాండు సమీపంలోని నోబెల్ థియేటర్ వద్ద అక్కా చెల్లెమ్మలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్-6 పథకాల ద్వార పేదలకు భరోసా ఇస్తోందని అన్నారు. జరుగబోయే ఎన్నికల్లో వైసీపీ అరాచక పాలనకు అంతం తప్పదని అన్నారు. కార్యక్రమంలో నాయకులు అన్సర్‌బాషా, నాగరాజు, నరసింహులు, ఖాజా రసూల్, అజీమ్, కరీముల్లా, మౌలాలి, అనీఫ్, అబ్దుల్లా, గఫార్ పాల్గొన్నారు.

**టీడీపీలో చేరిక:** చాగలమర్రి గ్రామంలోని మల్లెంవారి వీధిలో వైసీపీకి చెందిన ఎం.లక్ష్మీనా రాయణ, నరసింహులు, మురళీకృష్ణ, రమేష్, శ్రీనివాసులుతో పాటు మరో 50 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించాం. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు లక్ష్మీనారాయణగౌడ్, రామతీర్థం, మహబూబ్‌బాషా, నాగరాజు, మదార్‌సా, ఆవుల ప్రతాప్ పాల్గొన్నారు.

**టీడీపీ వస్తే భూ యాజమాన్య హక్కు చట్టం రద్దు**

**ఉయ్యాలవాడ:** టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వైసీపీ ప్రభుత్వం తెచ్చిన భూ యమాజమాన్య హక్కు చట్టాని రద్దు చేస్తామని ఆళ్లగడ్డ టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియ అన్నారు. ఆదివారం సర్వాయిపల్లె, బోడెమ్మనూరు, పుచ్చకాయపల్లె, కాకరవాడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ భూహ క్కు చట్టం ద్వారా రైతుల భూములను వైసీపీ తాకట్టు పెట్టే యోచ నలో ఉందని ఆరోపించారు. నాయకులు రమేష్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, నరేంద్రనాథరెడ్డి, హుసేన్‌బాషా, వెంకటేశ్వరరెడ్డి, శేఖర్ రెడ్డి, నారాయణరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

● వైసీపీ అరాచక పాలనకు అంతం పలకాలని జనసేన పార్టీ ఆళ్లగడ్డ ఇన్‌చార్జి ఇరిగెల రామపుల్లారెడ్డి పిలుపునిచ్చారు. పెద్దయ మ్మనూరు గ్రామంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రి యకు మద్దతుగా రోడ్‌షో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎంపీ పోచా నకిలీ విత్తనాలు ఇచ్చి రైతులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే అండ చూసుకొని గ్రామాల్లో నాయకులు దోపిడీలు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

**'టీడీపీతోనే మహిళా సాధికారత'**

**దొర్నిపాడు:** టీడీపీతోనే మహిళా సాధికారత సాధ్యమని ఆ పార్టీ నాయకుడు భూమా జగత్ విఖ్యాతరెడ్డి అన్నారు. మండలం లోని దొర్నిపాడు గ్రా మంలో ఆదివారం ప్రజలతో సమావేశం నిర్వహించారు. భూమా జగత్ విఖ్యాతరెడ్డి మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి నోచుకోక అప్పుల పాలు చేశారని అన్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మండల మాజీ అధ్యక్షుడు భూమా బ్రహ్మానందరెడ్డి, భూమా సం తోష్‌రెడ్డి, మల్లేశ్వరచౌదరి, సుబ్బన్న, సిద్ధి సత్యం, బుర్రారెడ్డిపల్లె సర్పంచ్ సుబ్బయ్యవెంకట్‌నాయుడు, మునయ్య, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**శిరివెళ్ల:** రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రావడం తథ్యమని యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి అన్నారు. ప్రజాగళంలో భాగంగా మండలంలోని వనికెందిన్నె, కామినేనిపల్లె, గోవిందపల్లె గ్రామంలో ఆదివారం ఆయన ప్రచారం చేశారు. కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి, మురళి, రాంభూపాల్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రవిచంద్రారెడ్డి, లక్ష్మిరెడ్డి, నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

**'టీడీపీని గెలిపించాలి'**

**నంద్యాల, మే 5(ఆంధ్రజ్యోతి):** టీడీపీని గెలిపించాలని ఆ పార్టీ నాయకుడు భార్గవ్‌రామ్‌నాయుడు కోరారు. ఆళ్లగడ్డ మండలంలోని బాచేపల్లె గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు మాజీ సర్పంచ్ రామచంద్రుడు, వంశీ, నవీన్, వెంకటేశ్వర్లు, ధర్మరాజు, జయసింహతో పాటు 30 కుటుంబాలు భార్గవ్ రామ్‌నాయుడు సమక్షంలో ఆళ్లగడ్డ పట్టణంలో టీడీపీలో చేరారు. పెద్దకందుకూరు గ్రామానికి చెందిన అహమ్మద్ హుస్సేన్, సీహెచ్ అబ్దుల్, షామీర, మాబుపీరాతోపాటు 15 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరాయి.

**'వైసీపీ పతనం మొదలైంది'**

**రుద్రవరం:** వైసీపీ పతనం మొదలైందని టీడీపీ నాయకుడు భార్గవరామ్‌నాయుడు అన్నారు. డి.కొట్టాల గ్రామానికి చెందిన మోహన్‌రెడ్డి, జయరామిరెడ్డికి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలకు చేసిందేమీలేదన్నారు. కార్యక్రమంలో భూమిరెడ్డి కృష్ణారెడ్డి, నాగిరెడ్డి పాల్గొన్నారు.

**'టీడీపీని గెలిపించాలి':** ఆళ్లగడ్డ టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియను గెలిపించాలని భార్గవరామనాయుడు తల్లి కిరణ్మయి ఇంటింటి ప్రచారం చేసి సూపర్‌సిక్స్ పథకాలు ప్రజలకు వివరించారు. ఆదివారం సాయంత్రం మండలంలోని తువ్వపల్లె, రెడ్డిపల్లె గ్రామాల్లో ప్రచారం చేశారు. కార్యక్రమంలో రంగనాయకులు, గురుమూర్తి, యువరాజు, ఖాశీం, దస్తగిరి పాల్గొన్నారు.



టీడీపీలో చేరిన బాచేపల్లె వైసీపీ నాయకులతో భార్గవ్‌రామ్ నాయుడు